# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 189 | శనివారం 05-07-2025 | పేజీలు : 12 | వెల-3










# సంక్షేమంలో కోత ఉండదు

వారికి పథకాలు యథాతథం: చంద్రబాబు
పేద, ధనిక అంతరాలు తగ్గించేందుకే పీ-4..
పథకం సమర్థ అమలుకు 2 కమిటీలు
ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 6-10 వేల బంగారు కుటుంబాలు
స్థానికంగా పరిశ్రమలుంటే వాటికి కుటుంబాల దత్తత బాధ్యత
ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు
లక్ష మంది మార్గదర్శులను గుర్తించాలి
ఫౌండేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ
పీ-4 లోగో ఆవిష్కరణ.. ఈ విధానం అమల్లో బాపట్ల నంబర్ వన్

# అసైన్డ్ భూములకు స్వేచ్ఛ కల్పించండి

అర్హత గల అసైన్డ్ భూములకు స్వేచ్ఛ కల్పించండి
22ఏలోని ఇనాం, చుక్కలు, షరతు పట్టా భూములకూ
రెవెన్యూ శాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
నిషేధిత జాబితా నుంచి తొలగించడంపై స్పష్టత
ఆగస్టు 25 నుంచి కొత్త పాసు పుస్తకాల జారీ
రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం ఆదేశం
వైసీపీ వారికి మేలు చేసేలా వార్తలు: అనగాని
మంత్రి వాదనను తోసిపుచ్చిన చంద్రబాబు
అన్నీ కరెక్టుగా ఉన్నవి ఎందుకు ఆపుతున్నారు?

చట్టప్రకారం అర్హత గల భూములకు నిషేధిత జాబితా 22(ఏ) నుంచి స్వేఛ్ఛ (ఫ్రీ హెూల్డ్) కల్పించే విషయంలో సత్వరమే నిర?యం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ శాఖను ఆదేశించారు. ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల కొనసాగింపుపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి వెంటనే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలు ఇంకెంతకాలం ఇబ్బంది పడాలని, రెవెన్యూ శాఖ ఎందుకు స్పష్టమైన వైఖరి తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ శాఖపై సమీక్ష చేశారు. అసైన్డ్ భూములను ఫ్రీ హెూల్డ్ ఎలా చేయాలన్న విషయంలో స్పష్టత ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం-1977 చట్టసవరణ మేరకు అర్హత గల భూములను ఫ్రీ హెూల్డ్ చేసే



## పది తర్వాత చదువు ఆపొద్దు... ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

చదువు మానేసి ఎవరూ ఇంట్లో ఉండకూడదని మంత్రి లోకేశ్ ఆదేశం
ప్రతి విద్యార్థి ఎక్కడ చేరారో ట్రాక్ చేయాలని అధికారులకు సూచన
ఆగస్టు 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభం
యూడైస్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం
ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మార్కుల విధానంలో కీలక మార్పులు

## పవన్‌కు సోయి లేదు.. బాబు స్క్రిప్ట్ చదువుతున్నారు:

డిప్యూటీ సీఎం పవన్‌కు రాష్ట్రంపై సోయి లేదు
చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టునే పవన్ చదువుతున్నారు
రాష్ట్రంలో దాడులు చేస్తోంది టీడీపీ గూండాలే
వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు
రాజకీయాలు నేర్చుకోవాలని పవన్‌కు హితవు



## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ



## తాటాకు చప్పుళ్లకు భయపడం.. 2029లో మీరెలా వస్తారో చూస్తాం

మార్కాపురంలో రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన
రంపాలు, కుత్తుకలంటూ బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ
గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం ఆలోచనలు ఉన్నాయని ఆరోపణ
సామాన్యులను భయపెడితే సహించేది లేదని తేల్చిచెప్పిన పవన్

రంపాలు తెస్తాం, కుత్తుకలు కోస్తాం వంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ



# మైనింగ్ స్కెచల విక్రయం

రూ.3 లక్షలు వసూలు
అరకోటికిపైగా గుంజుడు
లక్షల్లో ముట్టజెబితే స్కెచలు
మిగిలినవారికి జెల్ల
53 దరఖాస్తులు
ఒక్క రౌతులపూడికే 45

గనులశాఖలో చిన్న తరహా ఖనిజాలు దక్కించుకునేందుకు ఉమ్మడి జిల్లాలో నెలకొన్న భారీ పోటీ ఆ సర్వేయర్‌కు లక్షల్లో కాసుల వర్షం కురిపించింది. ఫస్ట్ కం ఫస్ట్ విధానంలో ముందుగా మైనింగ్‌కు దరఖాస్తు చేసుకున్నవారికే లీజు దక్కనుండడంతో సదరు ఉద్యోగి ఇదే అదనుగా స్కెచలకు బేరం పెట్టేశాడు. దరఖాస్తుకు తోడు మైనింగ్ స్కెచ పక్కాగా ఉంటేనే లీజు దక్కనుండడాన్ని అసరాగా చేసుకుని భారీగా పిండేశాడు. ఉచితంగా ఇవ్వాల్సిన మైనింగ్ స్కెచలకు



# సంక్షేమంలో కోత ఉండదు

బంగారు కుటుంబాలకు ఎంపికైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఎలాంటి కోతా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్‌షిప(పీ-4) విధానంలో భాగంగా.. ప్రతి నియోజకవర్గంలోనూ 6-10 వేల పేద కుటుంబాలు.. బంగారు కుటుంబాలకు ఎంపికయ్యే అవకాశాలున్నాయన్నారు. స్థానికంగా ఏయే అసెంబ్లీ స్థానాల్లో పరిశ్రమలు ఉంటే.. వాటి యాజమాన్యాలు అక్కడి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధానం అమలు చేస్తామని తెలిపారు. పరిశ్రమలు లేని నియోజకవర్గాలు, ధనవంతులు పెద్దగా ఉండని ఏజెన్సీ ఏరియాల్లోని బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అన్వేషించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని చెప్పారు. స్వరా?ంధ్ర పీ-4 ఫౌండేషన్ తొలి సర్వసభ్య సమావేశం శుక్రవారం సీఎం అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కానూరేన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు ఇందులో పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థ అమలుకు 2 కమిటీలు ఏర్పాటు చేయాలని సీఎం ఈ సందర‌రేగా ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పీ-4 చాప్టర్ల ఏర్పాటుకు నిర?యం తీసుకున్నారు. ఈ కమిటీల్లో స్వరా?ంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్‌చైర్మన్, ఇన్‌చార్జి మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ-4 సూర్తిని చాటేలా రూపొందించిన 6 రకాల లోగోలను అధికారులు సీఎం ముందుంచారు. అందరి అభిప్రాయం తీసుకున్న తర్వాత ఒక లోగోను ఆయన ఈ సమావేశంలో ఖరారు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పేదల బతుకుల్లో వెలుగును నింపే పీ-4 సూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం పిలుపిచ్చారు. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేందుకే ఈ విధానంఅమలు చేస్తున్నామన్నారు. గతంలో జన్మభూమి అని పిలుపిస్తే మంచి స్పందన వచ్చిందని.. ఇప్పుడు పీ-4కూ మంచి స్పందన వస్తోందని చెప్పారు. 'ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించే లక్ష్యంతో పనిచేయాలి. బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శుల పాత్రపై మరింత స్పష్టతకు రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు దిశానిర్దేశం చేస్తూ ఉండాలి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్‌ఆర్‌ఐలు, వివిధ పరిశ్రమలు, ధనవంతులు ఎవరున్నారో గమనించండి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించేవారిని గుర్తించండి. వారిని పీ-4 వేదికపైకి తీసుకురావాలి' అని ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు.

**2029కి పేదరిక నిర్మూలన..**

కేవలం సంక్షేమం అందిస్తే పేదరికం పోదని, 75 ఏళ్లుగా సంక్షేమంపై ఎంతో ఖర్చు చేస్తున్నా పేదరిక నిర్మూలన మాత్రం జరుగడం లేదని సీఎం అన్నారు. 'పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేయాలి. పీ-4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపుమాపాలి.

సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన టాప్-10 శాతం మందిని.. అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందితో అనుసంధానం చేసే కార్యక్రమమిది. సమాజంలోని వనరులను ఉపయోగించి పైకి ఎదిగిన వారు ఇప్పుడు సమాజానికి ఎంతోకొంత తిరిగిచ్చేందుకు సిద్ధపడుతున్నారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్, వేదాంత, జీఎమ్మార్ వంటి సంస్థలే దీనికి ఉదాహరణ. పీ-4 ద్వారా లబ్ధి పొందిన వారి కుటుంబాల గాథలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మార్గదర్శులకు సముచిత రీతిలో గౌరవమివ్వాలి' అని కోరారు.

**పీ-4 అమల్లో బాపట్ల టాప్..**

పీ-4 అమల్లో బాపట్ల జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని సీఎం తెలిపారు. దీనికి కృషిచేసిన ఆ జిల్లా ప్రజాప్రతినిధులను, కలెక్టర్‌ను అభినందించారు. ఈ విధానం ద్వారా ముఖ్యమంత్రి అదుతే కార్యక్రమాన్ని చేపడుతున్నారని, దీనికి తమ వంతు సహకారం అందిస్తామని పలువురు ఎమ్మెల్యేలు చెప్పారు. దీని అమలుపై తమకున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# అసైన్డ్ భూములకు స్వేచ్ఛ కల్పించండి

విషయంలో సత్వరమే నిర?యం తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు. పక్కా నిబంధనల ప్రకారం ఉన్న భూములను ఫ్రీహోల్డ్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. 22ఏలోని ఇనాం, చుక్కలు, షరతు పట్టా భూములకూ వర్తించనుంది. జగన్ ప్రభుత్వంలో 2024 మే నాటికి 13.59 లక్షల ఎకరాల భూములను ఫ్రీ హోల్డ్ చేశారు. అందులో 5.74 లక్షల ఎకరాలను చట్టవిరుద్ధంగా, అక్రమంగా నిషే?ధిత జాబితా నుంచి తొలగించారని రెవెన్యూ శాఖ గుర్తించింది. చట్టప్రకారం, నిబంధనల మేరకు ఫ్రీహోల్డ్ అయిన భూములు 7.16లక్షల ఎకరాలు ఉన్నాయి. ఇందు లో నిజమైన అసైనీలే పొజిషన్‌లో ఉన్నవాటిని పక్కా రికార్డులను పరిశీలించి రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు. ఇకపై అసైన్డ్ చట్టసవ రణ ప్రకారం 20 ఏళ్ల కాలపరిమితి దాటిన భూములు, అసైనీలే పొజిషన్‌లో ఉన్నవాటిని ఏటా ఫ్రీ హోల్డ్ అయ్యేలా నిర?యాలు తీసుకోనున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ అంశాలపై మరోసారి చర్చించి తగిన నిర?యాలు తీసుకుని ప్రభుత్వానికి సిఫారసులతో కూడిన నివేదిక ఇవ్వనుంది. ఇదంతా జరగడానికి అక్టోబరు దాకా పట్టొచ్చని మంత్రి అనగాని చెప్పారు. అయితే ముఖ్యమంత్రి మాత్రం వీలైనంత త్వరగా ప్రజలకు మేలు చేసేలా నిర?యాలు తీసుకోవాలని అన్నారు.

# పది తర్వాత చదువు ఆపొద్దు... ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి:

పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఏ ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా, ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఇంటర్మీడియట్ విద్యపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర‌రేగా లోకేశ్ మాట్లాడుతూ, "పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఎక్కడ, ఏ కోర్సులో ప్రవేశం పొందారో కచ్చితంగా ట్రాక్ చేయాలి. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖతో సమన్వయం చేసుకుని పక్కాగా వివరాలు నమోదు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని అధికారులు మంత్రికి వివరించారు. యూడైస్ (%ఖణ×ూజు%) నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించే లక్ష్యంతో ఆగస్టు 7వ తేదీ నుంచి 'అక్షర ఆంధ్ర' (ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఈ సమావేశంలో తెలిపారు.

అదేవిధంగా, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇబ్బందులు లేకుండా, వారికి భాషా సబ్జెక్టుల మార్కులను మిగిలిన సబ్జెక్టుల మార్కుల సగటుగా పరిగణించాలని మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, సమగ్రశిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మైనింగ్ స్కెచల విక్రయం

హెక్టారుకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేశాడు. ఇలా మూడు రోజుల వ్యవధిలో సదరు సర్వేయర్ అర కోటికిపైగానే జేబులో వేసేసుకున్నాడు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మైనింగ్ లీజులకు 53 దరఖాస్తులు రాగా 45 ఒక్క రౌతులపూడిలో క్వారీలకే వచ్చాయి. ఇందు లో సదరు సర్వేయర్ తనకు భారీగా ముట్టజె ప్పిన రెండు కంపెనీలకు 15 దరఖాస్తులు దఖలు చేయించడం విశేషం.

**తొలుత వచ్చిన వారికే..** గత వైసీపీ హయాంలో కుదేలైన మైనింగ్ రంగానికి పునర్జీవం కల్పించేలా ఈ ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం మినరల్ పాలసీ-2025 తెచ్చిం ది. ఖనిజ నిబంధనలు సవరిస్తూ కిందటి గురు వారం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం మైనింగ్ లీజులకు ఎవరు ముందు దరఖాస్తు చేసుకుంటే వారికే గనులు కేటాయించేలా ప్రభు త్వం నిర?యించింది. ఫస్ట్ కం ఫస్ట్ అప్లికేషన విధానం అమల్లోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో గత నెల 30 నుంచి ఈ నెల 1,2 తేదీల్లో అనేక మంది మైనింగ్ వ్యాపారులు క్వారీల్లో నల్లరా యికి పోటీ పడ్డారు. దీంతో ఉమ్మడి జిల్లావ్యా ప్తంగా పోటీ తీవ్రంగా నెలకొంది. మైనింగ్ స్కెచ పక్కాగా ఉంటేనే లీజు మంజూరవు తుం ది. గనులశాఖ ఈ స్కెచలను దరఖాస్తుదా రులకు ఉచితంగా ఇవ్వాలి. ఎందు కంటే లీజు దారుడు దరఖాస్తు సమయంలోనే హెక్టారు మైనింగ్ తవ్వకానికి రూ.80 వేలు చొ ప్పున చెల్లిస్తాడు. రూ.5 వేలు సర్వే ఫీజు కట్టాలి.

**ఇక్కడా వైసీపీ నేతలే..!** అప్లికేషన ఆనలైనలో దా ఖలు చేయడానికి సమయం పట్టడం, కొత్త వ్యాపారులకు అవగా హన లేకపోవడంతో సదరు సర్వేయర్ ఏకంగా ఎనిమిది మందిని పురమాయించి రాజమహేం ద్రవరంలో ఓ అపార్ట్‌మెంట్ నుంచి వంద హెక్టా ర్ల మైనింగ్ కోసం వ్యాపారుల తరపున 15 లీజు దరఖాస్తులు చేయించారు. కాకినాడ గనుల శాఖ లో అవుట్‌సోర్సింగ్ మాజీ మహిళా ఉద్యోగి సైతం కొందరు వ్యాపారుల తరపున దరఖా స్తులు దాఖలు చేశారు. ఇదిలా ఉంటే వచ్చిన దరఖాస్తులను సోమవారం నుంచి పరిశీలించి ఎవరు ముందుగా లీజులకు దరఖాస్తు చేశారు? స్కెచలు ఎవరివి పక్కాగా ఉన్నాయో నిర్ధారించి లీజులు ఖరారు చేయనున్నారు. దరఖాస్తుల్లో అనేక మంది వైసీపీ వ్యాపారులు ఉండడంతో లీజుల కోసం వీరు సైతం చక్రం తిప్పుతున్నారు.

**రౌతులపూడికే డిమాండ్..** ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 53 మైనింగ్ దరఖా స్తులు ఆనలైనలో రాగా ఇందులో 45 దరఖా స్తులు ఒక్క రౌతులపూడిలోని నల్లరాతి క్వారీలకే దాఖలయ్యాయి. మిగిలినవి పెద్దాపురం గ్రావెల్, జెడ్.అన్నవరం, వాలుతిమ్మాపురం ప్రాంతాలకు దాఖలయ్యాయి. రౌతులపూడిలోని వందల హెక్టా ర్లలో క్వారీలకు 45 దరఖాస్తులు పడ్డాయి.

**పక్కాగా స్కెచవేసి కొట్టేశాడు..** ఉమ్మడి జిల్లాలో కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లోని గనుల శాఖ కార్యాలయాల్లో సర్వే యర్ల వద్ద మైనింగ్ స్కెచలు అందుబాటులో ఉంటాయి. లీజుదారులు వీటిని దక్కించు కునేం దుకు ప్రయత్నించారు. ఖనిజ నిబంధనలు విడుదలవడానికి కొన్ని రోజుల ముందే తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గను ల శాఖ సర్వేయర్ వీటిపై కన్నేశాడు. ఈయన పదిహేనేళ్ల నుంచీ ఇక్కడే పాతుకు పోయాడు. కాకినాడ సర్వేయరేమో జూనియర్. కాకినాడ కా ర్యాలయంలో ఉన్న స్కెచలన్నీ అవసరం పేరు తో సదరు రాజమహేంద్రవరం గనులశాఖ సర్వే యర్ ముందే రప్పించేశాడు. గనులశాఖ అను మతించిన ప్రైవేటు సర్వేయర్ల వద్ద స్కెచలను పరిశీలన పేరుతో ముందుగానే రప్పించుకున్నా డు. ఆ తర్వాత ఇక్కడి నుంచే కథ నడిపాడు. స్కెచలను హెక్టారుకు రూ.3 లక్షల వరకు సద రు సర్వేయర్ విక్రయించాడు. కొందరు వ్యాపా రులు 5, 10, 15 హెక్టార్లకు అప్లికేషన్లు దాఖలు చేయగా ఈ పెద్ద స్కెచలకు రూ.10 లక్షల వరకు డబ్బులు గుంజేశాడు. రౌతులపూడి క్వారీ లకు డిమాండ్ ఉండడంతో సుమారు 60 క్వారీల స్కెచలు తన వద్దే ఉంచుకున్నాడు. స్కెచ ఉన్న దరఖాస్తుదారుడికి లీజు అవకాశా లు పుష్కలంగా ఉండడంతో అనేక మంది వ్యాపారులు వీటిని సదరు సర్వేయర్ వద్ద కొను గోలు చేశారు. రవి అనే వ్యాపారి సత్య ఇంజ నీరింగ్ పేరుతో పలు పేర్లు మార్చి ఏడు దర ఖాస్తులు దాఖలు చేశారు. ఈ మైనింగ్ ప్రాంతం స్కెచలన్నీ ఈయన ముందే కొనేశాడు. సదరు సర్వేయర్ అడ్డంగా సహకరించాడు. రౌతులపూ డి క్వారీకి సంబంధించి దాదాపు 28 మంది వ్యాపారులు లక్షలకు లక్షలు సర్వేయరుకు ము ట్టజెప్పారు. మెట్ట ప్రాంతానికి చెందిన ఓ కాం ట్రాక్టర్ కంపెనీ ఆరు దరఖాస్తులు చేయగా స్కెచలకు భారీగా ముట్టజెప్పింది. సదరు ఉద్యోగి మూడు రోజుల వ్యవధిలో అర కోటిపైనే జేబు నింపేసుకున్నాడు. కాకినాడ సర్వేయర్ జూనియర్ కావడం రాజమహేంద్రవరం ఏడీ కార్యాలయ సర్వేయర్‌కు బాగా కలిసొచ్చింది.

# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# పవన్‌కు సోయి లేదు.. బాబు స్క్రిప్ట్ చదువుతున్నారు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాష్ట్రంలో ఏం జరుగుతుందో సోయి లేదని, ఆయన ముందుగా రాజకీయాలు నేర్చుకోవాలని వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పవన్ కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టును చదువుతున్నారని, సొంత అవగాహనతో మాట్లాడటం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాజకీయాలపై దృష్టి పెట్టకుండా పవన్ తన షూటింగ్‌లు, స్పెషల్ ఫ్లైట్లతో బిజీగా ఉన్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని అంబటి ఆరోపించారు. పొన్నూరు, వినుకొండ వంటి ప్రాంతాల్లో జరుగుతున్న దాడులకు తెలుగుదేశం పార్టీ గూండాలే కారణమని, ఈ వాస్తవాన్ని పవన్ కల్యాణ్ గ్రహించడం లేదని అన్నారు. చంద్రబాబుకు సన్నిహితులైన కొందరు రిటైర్డ్, ప్రస్తుత పోలీస్ అధికారుల బృందం.. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తోందని, నేరస్థులను కాపాడుతోందని ఆయన ఆరోపించారు. ఈ దాడులన్నింటికీ సంబంధించిన జాబితా తన వద్ద ఉందని తెలిపారు. ఎన్నికల్లో తమకు 11 సీట్లు మాత్రమే వచ్చినప్పటికీ, 40 శాతం ఓటింగ్ సాధించామని అంబటి గుర్తుచేశారు. ఈ విషయాన్ని విస్మరించి తమను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. పవన్ కల్యాణ్ ఒంటరిగా నిలబడితే రెండుచోట్లా ఓడిపోయిన చరిత్ర ఆయనకుందని, ఇప్పుడు టీడీపీ, బీజేపీలతో కలవడం వల్లే గెలిచారని ఎద్దేవా చేశారు. ఈ సందర‌రేగా పవన్ తీరును ఉద్దేశిస్తూ ఆయన ఒక కథ చెప్పారు. "అదో స్వామి చెప్పినట్టు మా ఊర్లో ఒకడు ఉండేవాడు. 'ఎంతుందిరా పొలం?' అంటే '350 ఎకరాలండి' అనేవాడు. 'నీకేనా?' అని అడిగితే, 'నాకును, చల్లపల్లి జమీందారు గారికి కలిపి. ఆయనకి 349 ఎకరాలు, నాకు ఒక ఎకరం' అని చెప్పేవాడు. నీ వ్యవహారం కూడా అట్టాగే ఉంది. నువ్వు సింగిల్‌గా నిలబడితే ఓడిపోయావు, ఇప్పుడు చంద్రబాబు, మోదీ గారితో కలిస్తే నీకు 21 సీట్లు వచ్చాయి. దానిలో నీ మహత్యం ఏముందో మాకు తెలియదు. మీకున్నది ఆ ఒక్క ఎకరమే, అది కూడా ఉందో లేదో. దయచేసి పవన్ కల్యాణ్ గారు రాజకీయాలు నేర్చుకోండి, రాష్ట్రంలో ఏం జరుగు తుందో తెలుసుకోండి" అంటూ అంబటి ఘాటుగా విమ ర్శించారు. కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత మొదలైందని అంబటి అన్నారు. ప్రజలు జగన్ పాలనను గుర్తుచేసుకుంటూ, కూటమికి ఓటు వేసి తప్పు చేశామని బాధపడుతున్నారని చెప్పారు. ప్రజల్లోకి జగన్ వస్తే తట్టుకోలేమనే భయంతోనే ప్రభుత్వం ఆయన పర్యటనలకు అనుమతులు నిరాకరిస్తోందని విమర్శించారు.

# తాటాకు చప్పుళ్లకు భయపడం.. 2029లో మీరెలా వస్తారో చూస్తాం

చేశారు. గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం, గుండాయిజం చేయాలన్న ఆలోచనలు కనిపిస్తున్నాయని, సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తే మాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో శుక్రవారం రూ.1,290 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న రక్షిత తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ప్రస్తుతం 11 సీట్లు గెలిచిన మీకు మేం గౌరవం ఇస్తున్నాం. మా పాలనలో ఏమైనా తప్పులుంటే చెప్పండి, సరిచేసుకుంటాం. అంతేగానీ, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం" అని అన్నారు. గతంలో వైసీపీకి 151 సీట్లు వచ్చి, తాను రెండు చోట్లా ఓడిపోయినప్పుడే ధైర్యంగా నిలబడి పోరాడామని పవన్ గుర్తుచేశారు. "అలాంటి మమ్మల్ని ఎదుర్కోవడానికి ఎంత దమ్ము కావాలో ఆలోచించండి. ఇప్పుడు 2029లో మా అంతు చూస్తామంటున్నారు. అసలు అప్పటికి మీరెలా అధికారంలోకి వస్తారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు. తనకు వైసీపీలో ఏ ఒక్కరిపైనా వ్యక్తిగత కక్షలు లేవని, కానీ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

## శ్రీ దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసిన ములుగు జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్



తెలుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 4 : తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరవీరుడుదొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర‌రేగా విగ్రహానికి పూలమాల వేసి స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ మాట్లాడుతూ గొర్లకాపరి కుటుంబం లోపుట్టిన దొడ్డి కొమురయ్య అప్పటి ఆంధ్ర మహా సభలో సభ్యులుగా చేరి రజాకార్ల పాలనలో విస్నూరు రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ పెదప్రజలను బానిసలుగా చూస్తు వెట్టి చాకిరి చేయించుకునేవారు . ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా వెట్టిచాకిరినీ విస్నూరు ఆగడాలను ఎదురిస్తు ముందువరుసలో నిలిచారు. వారి తుపాకీ గుళ్ళకు బలయి రజాకార్ల, పెత్తం దార్ల ఆగడాలను అణచివేయుటకు దొడ్డి కొమురయ్య పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల బిసి సెల్ అధ్యక్షుడు పొడాల ఓం ప్రకాశ్, బీసీ సెల్ కార్యదర్శి ఓజ్జల కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నద్దునూరి రమేష్ , పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన్ పాల్గొన్నారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి: అసదుద్దీన్ ఒవైసీ

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. రెండు రోజుల క్రితం స్వల్ప అస్వస్థత కారణంగా కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయన త్వరగా కోలుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తదితరులు ఆకాంక్షించారు. వైద్యులకు ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా తీశారు.

## గిరిజన కోచింగ్ సెంటర్ తరలించాలి

**ప్రిన్సిపాల్ కి వినతిపత్రం అందజేసిన గిరిజన , విద్యార్థి సంఘాల నాయకులు**



హన్మకొండ న్యూస్ టుడే ( పల్లె వెలుగు జూలై 4 : బాలసముద్రంలోని నిర్వహిస్తున్న గిరిజన శాఖ కోచింగ్ సెంటర్ వేరే చోట తరలించి, గిరిజన బాలుర (బి) హాస్టల్ ఏర్పాటు చేయాలని గిరిజన, విద్యార్థి సంఘాల నాయకులు కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ లింగాల శ్రీరాములు గారికి వినతిపత్రం అందజేశామని నాయకులు తెలిపారు. ఈ సందర‌రేగా వారు మాట్లాడుతూ హన్మకొండ నియోజకవర్గంలోని బాలసముద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహానికి గత ఏడాదిలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అరెపల్లికి తరలించడంతో హన్మకొండ నియోజకవర్గంలో ఎస్టీ బాలుర హాస్టల్ లేకపోవడంతో ఎస్టీ విద్యార్థులకు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే గిరిజన శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం దుర్మార్గం అని అన్నారు . అదే విధంగా అశోకకాలనీ లోని ఉన్నటువంటి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో గిరిజన కోచింగ్ సెంటర్ అభ్యర్థులను రాత్రి సమయంలో పంపడంతో మిగతా కాలేజి హాస్టల్ విద్యార్థులకు సరిపడడం లేదన్నారు. హాస్టల్లో కొత్తగా చేరే విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం లేదని, దీంతో కళాశాల హాస్టల్లో 4 రూంలు కోచింగ్ సెంటర్ అభ్యర్థులు వాడుకోవడంతో కాలేజీ హాస్టల్ విద్యార్థులకు ఉండడానికి వెసులుబాటు లేక ఇరుకు గదులలో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఆధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గిరిజన కోచింగ్ సెంటర్ భట్టుపల్లి కానీ చింతగట్టు లో ఖాళీగా ఉన్నటువంటి గిరిజన భవనంలో గిరిజన కోచింగ్ సెంటర్ నిర్వహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పీఓ కి కోరడం జరుగుతుందని తెలిపారు. హన్మకొండ నగరంలోని ఎస్టీ బి హాస్టల్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే, గిరిజన శాఖ మంత్రి ని కలుస్తామని వారు అన్నారు. బాలసముద్రం నుండి గిరిజన కోచింగ్ సెంటర్ తరలించే వరకు విద్యార్థులను సమీకరించి దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్, డియస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గిరిజన సంఘం %డ% బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, సేవాలాల్ సేనా సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా సమ్మలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమరభేరి సభకి బయలుదేరిన కాంగ్రెస్ గ్రామాధ్యాక్షులు.

**జండా ఊపి బస్సును ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు**

కేసముద్రం, జులై 04(పల్లె వెలుగు): శుక్రవారం హైదరాబాదు లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనం (సామాజిక న్యాయ సమరభేరి సభ)కి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు తరలివెళ్లారు. ముఖ్య అతిథులుగా హాజరైన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే భారీ బహిరంగ సభకి కేసముద్రం మండలంలో జ్యోతిరావు పూలే సెంటర్ లో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రషీద్ ఖాన్, ముజ్జు షేక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేద్దాం...



## జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్.బి. నవ్య...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు సూర్తీతో ప్రజలకు సేవలు చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య అల్లూరి జయంతి సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల సందరరేగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ బి. నవ్య మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జన్మదినం సందరరేగా పోరాట యోధుడు , స్వాతంత్ర సమరయోధుడు కి ఘనంగా నివాళులు అర్పించుకోవడం మన బాధ్యత, ఆయన సూర్తీతో మనం దేశభక్తి ని మరింత పెంచుకోవడం మరియు దేశ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రభుత్వ సేవలో మనం ఉన్నాం కావున ఆ మహానుభావుడి సూర్తీతో మనం ప్రజలకు మరింత గా సేవలు చేయాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు గిరిజనుల పట్ల జరుగుతున్న అసమానతలను తెలిపారు. వాటిని ద ృష్టిలో పెట్టుకొని సరిచేసే చర్యలు చేపడతామని ఈ సందరరేగా తెలియజేశారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీలకు చెందిన సమస్యలను వెరిఫై చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన జిల్లాలో ఉన్న ట్రైబల్ గ్రామాలకు మౌలిక వసతులు ,కావలసిన త్రాగు నీరు ,రోడ్లు ,కరెంటు మొదలగు సమస్యలను జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేస్తూ ఉండడం జరుగుతుందని ఇంకా మిగిలిపోయినవి ఏవైనా ఉంటే వాటిని కూడా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరరేగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... తెలుగువీర లేవరా దీక్షబోని సాగర అంటూ తెలుగుజాతిని చైతన్య పరిచిన అల్లూరి సీతారామరాజు కు ఘనంగా నివాళు లు అర్పించుకుంటున్నాను ,ఆయన సూర్తీతో ప్రజలకు సేవలు చేస్తామని, అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన సంఘటనలు సబికులకు తెలియజేశారు. ఈ సందరరేగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేజీబీవీలో సీట్లు పెంచి గిరిజనులకు తప్పక ప్రవేశాలు కల్పించాలని, అన్యాయం జరిగిన గిరిజనులకు రావలసిన ఇంటి స్థలాలు, ఇండ్లు, కాంపెన్సేషన్ లు మొదలగు బెనిఫిట్స్ అన్ని వెంటనే ఇప్పించే చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడవ శనివారం ఎస్సీ /ఎస్టీ గ్రీవెన్స్ కు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశానికి డి.అర్.ఓ. వెంకటనారాయణ మ్మ ,సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, ఇన్చార్జి ట్రైబల్ ఆఫీసర్ ( యస్ డిసి) కొండయ్య, కలెక్టరేట్ ఏవో శివ రాముడు,టూరిజం అధికారి విజయ, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, తాహసిల్దార్ రమేష్, కలెక్టరేట్ సూపరిన్డెంట్లు గోవింద్ సింగ్, వెంకటేశ్వర్లు,శ్రీనాథ్,ఇంద్రాణి, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల రాజు, కుశలన్న, హరి ,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రామరాజు, చంద్రప్ప, వెంకటేష్, లంబాడ సంఘం నాయకులు యోగేష్ నాయక్, శంకర్ నాయక్, కైలాష్ నాయక్ లు మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# అంగన్వాడి హెల్పర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

## ప్రాజెక్టు సీడీపీ అధికారిణి ఎస్. కోటేశ్వరి..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని అంగన్వాడీ హెల్పర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు ప్రాజెక్టు సీడీపీ అధికారిణి ఎస్. కోటేశ్వరి పేర్కొన్నారు.. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. బుక్కాపురంలోని అంగన్వాడీ కేంద్రం-1లో ఎస్సీ కేటగిరికి చెందిన గ్రూప్-3కు రోస్టర్ పాయింట్ కేటాయించడం జరిగిందన్నారు. ఎస్సీ కేటగిరీకి చెందిన అభ్యర్థులు ఆది ద్రావిడ, అనముక్, ఆర్య మాల, ఆర్వ మాల, బరికి, బ్యాకర బ్యాకరి, చలవాడి, ఎల్ల మలవార్, ఎల్ల మ్మలవండ్లు, హోలియా, హెూలియా దాసరి, మాదాసి కురువ, మాదరి కురువ, మహార్, మాల, మాల అయ్యవారు, మాలా దాసరి, మాలాదాసు, మాల హన్నా య్, మాల జంగం, మాల మస్తీ, మాల సాలి, మాల సన్యాసి, మన్నే, మందల సంబన్, యాటల, వళ్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిత అయ్యల్వర్, పంచామ, పారయ్య కులాలకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ సంబంధిత ధ ృవపత్రాలతో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆత్మకూర్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు సమర్పించాలన్నారు. పదో తరగతి విద్యా అర్హత ఉండి, 21 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండి, స్థానిక నివాసితులై ఉండాలన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

## వైద్యాధికారి డాక్టర్. వెంకట్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని, అప్రమత్తంగా ఉండాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసుకోవాలని తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ ృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబులుతాయన్నారు. పనికి రాని టైర్లు, బకెట్లలో, ఖాళీ కొబ్బరి బొండాలలో నీళ్లు నిల్వ ఉంచకూడదన్నారు. ఖాళీ చేసి పనికి రాని వస్తువులను పడేయలని, కూలరులో ఉన్న నీళ్లను తీసివేసి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. లేదంటే వీటన్నింటి వలన రోజుల తరబడి నిల్వ ఉన్న నీటిలో లార్వా, దోమలు వ ృద్ధి చెంది ఆరోగ్యానికి హాని చేస్తాయని తెలిపారు.ప్రజలు కూడా సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు.ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశు భ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అన్నారు.ఆహారంపై ఈగలు వాలకుండా మూతలు పెట్టి ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తినే ఆహారం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరికైనా సీజన్ వ్యాధులు ప్రభలుతే, వెంటనే ఏఎన్ఎం లకు గాని ఆశా కార్యకర్తలకుగాని తెలియజేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు రక్త పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. జ్వరాలు వస్తే వెంటనే రక్తపరీక్షలు చేయించుకో వాలన్నారు. దోమకాటుతో మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయని, కావున దోమకాటుకు గురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎవరైనా సీజనల్ వ్యాధులకు గురైతే వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి, వైద్యం అందించడం జరుగుతుందన్నారు.

# కర్నూలు జిల్లా దేవనకొండ లో టిడిపి నాయకులు , కార్యకర్తతో సమావేశమైన ఆలూరు ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లు

**సువరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం పై దిశా నిర్దేశం చేసిన కో ఆర్డినేటర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు**

**పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలి**

**వర్గ విభేదాలు పక్కన పెట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి క ృషి చేయాలి. ..ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆలూరు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజులు సమావేశమయ్యారు... అలూరు నియోజకవర్గంలో పార్టీ విబేధాలు సరిదిద్దేందడం తో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ అధిష్టానం ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లుగా జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు లను రెండు రోజుల కిందట నియమించింది.. ఈ మేరకు దేవనకొండలోని ఓ ఫంక్షన్ హాల్ లో నాయకులు , కార్యకర్తలతో సమావేశమైన కో ఆర్డినేటర్లు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా దిశా నిర్దేశం చేశారు..ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలన్నారు.. నియోజకవర్గంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తన ద ృష్టికి తీసుకురావాలని కోరారు..ఇక్కడ నెలకొన్న పార్టీ విబేధాలను సరిదిద్దేందుకే తమను ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు గా నియమించిందన్నారు..గడిచిన ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఆలూరులో ఓడిపోయామని , అందరు వర్గ విబేధాలను వీడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయానికి క ృషి చేయాలన్నారు... అనంతరం సపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎంపీ నాగరాజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, దేవనకొండ మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్, మండలంలోని టిడిపి సర్పంచులు, ఎంపిటీసులు, క్లస్టర్ , యూనిట్ ఇంచార్జి లు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# పార్ట్ టైమ్ ఇంస్ట్రక్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యాశాఖాధికారికి సన్మానం



**ఆదోని పల్లె వెలుగు జూలై 4** ఆదోని విద్యాశాఖాధికారి-1 గా నూతనంగా పదోన్నతి పొందిన ఎ.భూపాల్ రెడ్డి కి శుక్రవారం సమగ్రశిక్ష పార్ట్ టైమ్ ఇంస్ట్రక్టర్స్ ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ (588/2013) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా రాష్ట్ర కమిటీ సభ్యులు యన్.కీర మాట్లాడుతూ ఎ.భూపాల్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ నుండి అంచలంచలుగా ఎదిగి ఆదోని విద్యాశాఖాధికారి-1 గా పదోన్నతి పొందడం సంతోషదాయకమని, క్రీడలకు, క్రీడాకారులకు మంచి రోజులు వచ్చాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాద్, సత్యనారాయణ, ఉపాధ్యాక్షులు విజయ్ మోహన్, సుధారాణి నాయకులు రామక ృష?, జగన్నాథ్, ఇందిర, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు ఎక్కడ

**ప్రొద్దుటూరు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం...**

**విచ్చలివిడిగా పుస్తకాల విక్రయాలు ఫీజులు దోపిడి అరికట్టలేని విద్యాశాఖ...**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూలై 4** పొద్దుటూరు పట్టణంలోని డిప్యూటీ డీఈవో కార్యాలయం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, ప్రొద్దుటూరు పట్టణంలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు గత 22 రోజులుగా విద్యా సామాగ్రి అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్న అధిక ఫీజులు అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తా ఉన్న ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారి గాని డిప్యూటీ డిఈఓ గారు కానీ ఏ ఒక్క పాఠశాల తనిఖీ చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఎందుకు విద్యార్థుల సమస్యల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు, ప్రతి కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలకు వెళ్లి విద్యార్థులను గాని తల్లిదండ్రులు గాని ఎంత ఫీజులు వసూలు చేస్తూ ఉన్నారు. బుక్స్ ఫీజు యూనిఫామ్ షూ బెల్టు లకు ఎంత వసూలు చేస్తా ఉన్నారు అని విచారణ చేస్తే చాలా స్పష్టంగా అర్థమవుతుందని ఎందుకు ఇటువంటివి పరిగణలోకి తీసుకొని ఎంక్వయిరీ చేయకపోవడంలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు విద్యాశాఖ అధికారులకు మధ్య సంబంధం అంతర్యమేమని వారు విమర్శించారు, ప్రొద్దుటూరు పట్టణంలో ఇంతవరకు ఒక మండల విద్యాశాఖ అధికారి డిప్యూటీ డి ఈ ఓ గారు ఉండి కూడా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు తనిఖీలు చేయకపోవడం చర్యలు తీసుకోకపోవడం పైన జిల్లా విద్యాశాఖ అధికారులు వీరి అవినీతి అక్రమాల పైన విచారణ జరిపి వీరిని తక్షణమే విధుల నుండి తొలగించాలని ఈ సందరరేగా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం....




# మొహర్రం పండుగ సందర్భంగా పెద్ద స్వామి దర్గా స్వామి మరియు పీర్ల స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండలం,పుసులూరు గ్రామంలో మొహర్రం పండుగ సందరరేగా పెద్ద స్వామి దర్గా స్వామి మరియు పీర్ల స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పల్లె ప్రభాకర్ రెడ్డి,క ృష?,సుధాకర్ రెడ్డి, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు

# న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు,జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందరరేగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందరరేగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా క ృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.



# చైనాలో శాకాహారం దొరకదా? భారతీయుడి వీడియోతో వాస్తవాలు వెల్లడి!

చైనా అనగానే చాలామందికి పాములు, తేళ్లు, పట్టు పురుగులు, చికెన్ కాళ్లు వంటి వింత ఆహార పదార్థాలే గుర్తుకొస్తాయి. అక్కడి ఆహారపు అలవాట్లపై ఇంటర్నెట్‌లో ఎన్నో వీడియోలు వైరల్ కావడంతో, ఆ దేశంలో శాకాహారులు బతకడం చాలా కష్టమనే అభిప్రాయం చాలామందిలో బలంగా నాటుకుపోయింది. అయితే, ఈ అపోహలన్నింటినీ పటాపంచలు చేస్తూ, చైనాలో నివసిస్తున్న ఓ భారతీయ యువకుడు అక్కడి వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టారు.

# నంద్యాలలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి చేసి ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తాం







## – మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల. జూలై 04 . పల్లె వెలుగు** :నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని అబా%శీ%డం తాండ (సుగాలి మెట్ట) నందు అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డుమావత్ స్వామి నాయక్ ఏర్పాటుచేసిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , మార్కొడే డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అభివ ృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వం పట్ల ఆశీర్వాదం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. బంజారా ఆడబిడ్డలు సోదరులు చూపుతున్న అభిమానం, లబ్ధిదారుల ఆనందాన్ని చూసి మంత్రి ఫరూక్ సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మానిఫెస్టో హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అభివ ృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించింది అన్నారు .. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యాన్ని గురైన గ్రామాలను తమ ప్రభుత్వం అభివ ృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రైతుల వద్దనుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో సొమ్ము చెల్లించి రైతుల అవసరాలను తీర్చినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన ధాన్యం సొమ్ము రూ. 1674 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించినట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క ృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆయనకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ , రాజేష్ , గోవింద నాయుడు , మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్ , విజయ్ నాయక్ , కార్తీక్ నాయక్ , గ్రామ పెద్దలు , మహిళలు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో ఫ్రైడే డ్రై డే



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 4:** బండి ఆత్మకూరులో శుక్రవారం ఫ్రైడే సందరరేగా ఫ్రైడే కార్యక్రమాన్ని ఇచ్చే పట్టారు. స్థానిక కొత్త కొట్టాల కాలనీలో ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు నిలువ ఉన్న మురుగునీటిని తొలగించారు. మంచినీటి గచ్చులలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల అభివ ృద్ధి చెంది మలేరియా డెంగ్యూ జ్వరాలు వ్యాధులు వ్యాపించి ప్రజలు ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేస్తూ తగు జాగ్రత్తలు చెప్పారు నివారణ చర్యల గురించి తెలియజేశారు. టైర్లలో నీరు నిల్వ ఉంటే దోమలు కూడా వ్యాప్తి చెందుతాయని, ఇంటి పరిసరాల లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతారని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి పరిశుభ్రత వ్యయం విషయంలో జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చక్రవర్తి విజ్ఞప్తి చేశారు.

# పిడియస్ యు ఆధ్వర్యంలో కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు




**కడప ఇన్చార్జి పల్లె వెలుగు జులై 4** నెత్తురు మండే విద్యార్థులకు మరియు యువతకు ఆరాధ్యుడు దేశ స్వాతంత్రం కోసం స్వయం బ్రిటిష్ పరాయి పాలకులకు ఎదురొడ్డి నిలిచిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిడియస్ యు జిల్లా అధ్యక్షుడు నేతి.నాగేశ్వర అన్నారు. శుక్రవారం నాడు కడప నగరంలోని పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందరరేగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటిష్ పాలకులతో పోరాడిన గొప్ప విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని ప్రజల హక్కుల కోసం స్వాతంత్ర్య పోరాటం కోసం కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు ఆయన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నారు. అల్లూరి సీతారామరాజు సంస్క ృతం,విలువిద్య, గుర్రపుస్వారీలో మంచి ప్రావీణ్యం కలిగిన వీరుడు. అల్లూరి ఆశయానికి అనుగుణంగా విద్యార్థులు యువత సూర్తితో సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలు, అక్రమాల పై పోరాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా, నగర నాయకులు మహేష్,దిలీప్ రెడ్డి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

## మన్యం వీరుడికి ఘన నివాళి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దేశ స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైందని ఆయన పోరాటసూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి బ్రిటీష్ వారిపై పోరాడారని వారిని స్మరించుకోవడం జాతి ఎప్పటికీ మరవకూడదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారిపై పోరాడి ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ రామక్రిష?, స్వర?లత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా.

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. జూలై 04 . (పల్లె వెలుగు ):**పేదరోగులకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో భరోసా ఇస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణం ఎంపీ కార్యాలయంలో శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కు భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన సోముల నిర్మలమ్మ అను భాధితురాలుకు రూ. 100000 లక్ష ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను ఎంపీ అందించారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. జూలై 04 . పల్లె వెలుగు** :నంద్యాల అబాండం తాండ (సుగాలి మెట్ట) నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్ " అన్నారు పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కొడే డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డుమావత్ స్వామి నాయక్ , ఎమ్మార్వో , ఎంపీడీవో , ప్రభుత్వ అధికారులు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ , రాజేష్ , గోవింద నాయుడు , మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్ , విజయ్ నాయక్ , కార్తీక్ నాయక్ , గ్రామ పెద్దలు , మహిళలు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సెక్యూరిటీ గాడ్స్ పట్ల అసంభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఎస్ ఓ కేజీ రెడ్డి నీవెంటనే అరెస్టు చేయాలి.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సెక్యూరిటీ గాడ్స్ పై అసభ్యకరంగా మాట్లాడుతూ ఉన్న ఎస్ ఓ కేజేరెడ్డి వెంటనే కాంట్రాక్టర్లు విధుల్లో నుంచి తొలగించే ఎం వో యు ప్రకారం వేతనం 18,500 ఇవ్వాలని కోరుతూ ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ మహిళా సెక్యూరిటీ గార్ల పైన అసభ్య పదజాలంతో మాటల్లో చెప్పలేని విధంగా మహిళా సెక్యూరిటీ గార్డులను వేధిస్తున్న ఎస్ ఓ కేజీరెడ్డిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని వేతనం పెంచమని అడుగుతుంటే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తీసేస్తాము మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తున్న కేజీరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని నీకు చేతనైతే ఎం ఓ యు లో పొందుపరిచిన బెనిఫిట్స్ అన్ని సెక్యూరిటీ గార్డ్స్ కు ఇవ్వాలని అలాకాకుండా బెదిరింపు దూరంలకు పాల్పడితే సిఐటియు చూస్తూ ఊరుకోదని భవిష్యత్తులో ప్రజాసంఘాలను వివిధ రాజకీయ పార్టీలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. స్థానిక నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మేడం వెంటనే జోక్యం చేసుకొని ఎస్ ఓ కేజీ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగన్న చెన్నయ్య లక్ష్మీ చంద్రకళ నరేష్ కేసీ చెన్నయ్య నరసింహారాజు జయరాజు పద్మ తో పాటు సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

# చైనాలో శాకాహారం దొరకదా? భారతీయుడి వీడియోతో వాస్తవాలు వెల్లడి!

చైనా అనగానే చాలామందికి పాములు, తేళ్లు, పట్టు పురుగులు, చికెన్ కాళ్లు వంటి వింత ఆహార పదార్థాలే గుర్తుకొస్తాయి. అక్కడి ఆహారపు అలవాట్లపై ఇంటర్నెట్లో ఎన్నో వీడియోలు వైరల్ కావడంతో, ఆ దేశంలో శాకాహారులు బతకడం చాలా కష్టమనే అభిప్రాయం చాలామందిలో బలంగా నాటుకుపోయింది. అయితే, ఈ అపోహలన్నింటినీ పటాపంచలు చేస్తూ, చైనాలో నివసిస్తున్న ఓ భారతీయ యువకుడు అక్కడి వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టారు. చైనా శాకాహారులకు పీడకల కాదు, అదొక స్వర్గధామం అని ఆయన తన వీడియో ద్వారా నిరూపించారు. చైనాలోని గ్వాంగ్‌జౌలో నివసిస్తున్న అథర్వ మహేశ్వరి అనే భారతీయ యూట్యూబర్ ఇటీవల ఒక వీడియోను పంచుకున్నారు. "చైనా శాకాహారులకు నరకం లాంటిదా? ఈ అపోహలను తొలగించడానికే నేనున్నాను" అనే క్యాప్షన్‌తో ఆయన ఈ వీడియోను పోస్ట్ చేశారు. ఇందులో భాగంగా, ఆయన కున్మింగ్ నగరంలోని ఒక అతిపెద్ద, సందడిగా ఉండే కూరగాయల మార్కెట్‌కు ప్రేక్షకులను తీసుకెళ్లారు. ఆ మార్కెట్‌ను చూశాక, చైనాపై ఉన్న అభిప్రాయం పూర్తిగా మారిపోవడం ఖాయం. "చైనా ఆహారం అంటే అంతా మాంసాహారమేనన్న అపోహలను మర్చిపోండి. భారత్‌లోని ఎన్నో మార్కెట్ల కంటే ఇక్కడ ఎక్కువ రకాల కూరగాయలు అందుబాటులో ఉన్నాయి. ఇది నిజంగా శాకాహారులకు స్వర్గధామం" అని అథర్వ ఆ వీడియోలో వివరించారు. ఆ మార్కెట్‌లో మనకు తెలిసిన ఆస్పరాగస్, కాకరకాయ, సొరకాయ, ఉల్లికాడలు, స్వీట్ కార్న్, క్యారెట్

# ఖరీఫ్ 2025 ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు అవగాహన కార్యక్రమము.

**ముద్దనూరు పల్లె వెలుగు జులై 4** ముద్దనూరు మండలంలోని మండల వ్యవసా అధికారి కార్యాలయంలో ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి (నోటిఫైడ్) పొందిన పంటలకు పంట భీమా చెల్లించాలి అని రైతులను కోరారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానం తో అమలుచేస్తున్న పంటల బీమా పథకాన్ని సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. పంటల భీమా పథకాన్ని రెండు కేటగిరీలుగా విభజించారు అని తెలిపారు.ఇందులో 1)దిగుబడి ఆధారిత భీమా పథకం ,2) వాతావరణ ఆధారిత భీమా పథకం గా విభజించారు అన్నారు. పియం యఫ్. బి .వై దిగుబడి ఆధారిత పంటల బీమా పథకం క్రింద కేటాయించిన పంటలు. వరి, జొన్న,మొక్కజొన్న, కంది,ఎండు మిరప,మినుము,పసుపు,ఉల్లి

**ప్రీమియం డబ్బులు చెల్లించవలసి కంపెనీ పేరు.** ఫ్యూచర్ జెనరల్లి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం క్రింద కేటాయించిన పంటలు

వేరుశనగ, టొమోటో,అరటి,ప్రత్తి,నిమ్మ,బత్తాయి, పంటలకి భీమా చెల్లించాలి అన్నారు. ప్రీమియం డబ్బులు చెల్లించవలసి కంపెనీ పేరు. ఇఫ్కో టోకియో జెనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తదుపరి మండలంలోని కె తిమ్మాపురం గ్రామం లో గ్రామ నాయకుల సమక్షంలో గ్రామ సభ ఏర్పాటు చేసి పసల్ భీమా( పంటల భీమా పథకం) గురించి క్షుణ?ంగా రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.క్షేత్ర స్థాయిలో ప్రతి రైతు పసల్ భీమా పథకం గురించి అవగాహన పొంది నియమ నిబంధనలు అనుసరించి పంటల భీమా( ప్రీమియం డబ్బులు) చెల్లించాలి అన్నారు.తదుపరి గ్రామంలో ప్రతి రైతుకు అవగాహన కల్పించి ఖరీఫ్ 2025 లోరైతులు సాగు చేసిన పంటలకు రైతు వాటా ప్రీమియం డబ్బులను చెల్లించాలి అన్నారు.ప్రతి రైతు తమ పొలంలో ఏ పంట సాగు చేశారో గుర్తించి అటువంటి పంటలకు మాత్రమే ప్రీమియం డబ్బులను చెల్లించాలి అన్నారు.బ్యాంకుల్లో పంట రుణాలు పొందినప్పుడు తప్పనిసరి గా పంటలు సాగుచేసిన వాటికి మాత్రమే బీమా డబ్బులు చెల్లించాలి అన్నారు.

**రైతు సోదరులకు గమనిక** పంట నమోదు ప్రామాణికం ప్రకారం భీమా డబ్బులు చెల్లించాలి.పంట నమోదు తో లింకు చేయబడినది.పంట నమోదు కాకపోతే పసల్ బీమా పథకం వర్తించదు అని రైతులు గమనించాలి. భీమా చెల్లించుటకు కావలసిన పత్రాలు. ప్రస్తుత ఆధార్ నెంబరు పట్టాదారు పాస్ పుస్తకం మొబైల్ నెంబర్ రైతు సేవా కేంద్ర సిబ్బందిచే జారీ చేయబడిన పంట నమోదు ధ్రువీకరణ పత్రం.

**భీమా డబ్బులను ఎక్కడ చెల్లించాలి.** పంట రుణాలు



పొందని (నాన్ లోని) రైతులు వీరు సమీప కామన్ సర్వీస్ కేంద్రం లో లేదా ఏదేని సచివాలయం లో గాని చెల్లించవచ్చును.యన్.సి.ఐ. పి.పోర్టల్ లో గాని బీమా డబ్బులు చెల్లించవచ్చును అన్నారు. బ్యాంకు లో రుణాలు తీసుకున్న (లోని) రైతులు వీరు బ్యాంకు లోనే సాగు చేసిన పంటలను నమోదు చేయించి వాటికి మాత్రమే ప్రీమియం డబ్బులు చెల్లించాలి అన్నారు. పంట బీమా చేసుకొనుటకు చివరి తేదీ:- అన్ని పంటలకు జులై 31 వ తేదీ వరకు చివరి అవకాశం.అయితే వరి పంటకు మాత్రం 15 ఆగస్ట్ 2025 వ తేదీ వరకు చివరి అవకాశం అని అన్నారు.

**రైతు సోదరులకు విన్నపము.** ఖరీఫ్ 2025 లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు అనుమతి (నోటిఫైడ్ )పొందిన పంటలకు ప్రీమియం డబ్బులు చెల్లించాలి.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.

## జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా..

## జాతి గుండెల్లో పింగళి వెంకయ్య...!!



జాతి గుండెలో త్రివర?మై ఎగురుతూ తెలుగువాడిగా ఖ్యాతిని పొందుతూ స్వాతంత్ర్య సమరం లో జెండాగా వెలుగొంది దేశభక్తికి నిలువెత్తు రూపముగా నిలిచే... జాతి చేతికి ఘనమైన పతాకం ప్రతి హ ృదయములో ఎగురుతుంది ప్రతి క్షణం మూడు రంగుల ముచ్చట గొలుపుతూ నింగిలో రెపరెపలాడుతుంది అనుక్షణం.. పింగళి వెంకయ్య మదిలో మెదిలిన రూపం యావత్ జాతి చేతిలో మెరిసిన కంకణం గుండె నిండా ధైర్యము నింపే జెండా చిరునవ్వులతో విశ్వంలో ఎగురుతుంది నిత్యం... భారతీయుడికి చిహ్నంగా నిలిచింది ప్రపంచ వేదికలో చిరునామాగా తిరుగుతుంది స్వాతంత్ర్యానికి గుర్తుగా సగర్వంగా నవ్వుతూ చేతి పిడికిలి కర్రలో ముప్వర?మై తిరుగుతుంది.... జాతి మరిచిపోతున్న మహానేత ఇతను గుర్తు చేయుట మనందరి బాధ్యత జాతికి ఆయుధమైన త్రివర?ం అతను దేశ సంగ్రామపు నిజమైన రూపం ఈ కేతనం.. జెండాకిచ్చే గౌరవం రూప శిల్పి జాతి కీర్తిని భుజాలపై మోసే దేశభక్తుడు జాతి మనుగడలో ఆణిముత్యం స్వాతంత్ర్య సమరంలో అసామాన్య విజేత.. జోహార్లు జోహార్లు పింగళి వెంకయ్య జాతి జెండాలో నిన్ను చూస్తూ మురిసిపోతూ నీ ఇచ్చిన ఈ త్రివర?ం సమైక్యతగా కదులుతూ యావత్ దేశం మొత్తం రుణపడి ఉంది నీ త్యాగానికి.. కొప్పుల ప్రసాద్ నంద్యాల 9885066235

## విరక్తితో ఉరి వేసుకుని ఆత్మహత్య



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 5 :** జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో శు క్రవారం నాడు జరిగింది. మెసేజ్ జగన్మోహన్ కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈర?పాడు గ్రామానికి చెందిన బెస్త పుల్లమ్మ కుమారుడు బెస్త సుదర్శన్ (27) గత కొద్ది కాలం నుండి పక్షవాతానికి గురై రెండు కాళ్ల నరాలు సచ్చుబడిపోయి బాధపడుతూ ఉండేవాడని ఎస్సై తెలిపారు. దీని కారణంగా జీవితంపై విరక్తి చెంది శుక్రవారం 11 గంటల లో సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినాడు అని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు అందిన ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసక్తికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జగన్మోహన్ వివరించారు.

# సిఆర్పిలం అంతా చేసే ఆత్మగౌరవ పోరాటం విజయం

## -సిఆర్పి లతో అదనపు పనులు చేయించరాదు

## -పని భారం తగ్గించాలి

## -అధికారుల, రాజకీయ వేధింపులు ఆపాలి

## -సీఐటీయూ డిమాండ్

**నంద్యాల జూలై 04 . పల్లె వెలుగు** ):సిఆర్పిలమంతా కలిసి ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నామని ఏ ఒక్కరి పైన దాడి జరిగిందనో వేధింపులకు గురయ్యారని కాదు పోరాటం ఇలాంటి ఘటనలు మరొక్క సిఆర్పి పై జరగకూడదని ఐక్యంగా కలిసి పోరాటాన్ని కొనసాగిస్తున్నామని అందుకే సిఆర్పిలమంతా కలిసి పనులను నిలిపివేసి గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్డుపైకి వచ్చి పోరాటాన్ని చేస్తున్నామని ప్రజలు గమనించాలని మద్దతుగా నిలబడాలని,సిఆర్పి భవాని పైన దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన, ఆర్ పి షేక్ రహమతు బీ ను 30 వేలు ఇవ్వాలని లేకుంటే విధులనుంచి తొలగిస్తానని బెదిరించిన సి.ఓ. లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకోవాలని, సి అర్ పి ల పై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని అదనపు పనులు చేయించరాదని అధికారుల,రాజకీయ వేధింపులను ఆపాలని కోరుతూ ఏ.పీ. మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా 3వ రోజు నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్,జిల్లా నాయకులు పి. వెంకటలింగం, యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి లతోపాటు సిఆర్పిలు ప్రసన్న కుమారి, సులోచన, సత్యవతి, సువర?, మాధవి, జ్యోతి, అరుణ,పుష్పలత, రహమత్ బి,భవాని, అనిత, మహేశ్వరి తో పాటు 100 మంది సిఆర్పిలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు




అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి,యూనియన్ నాయకురాలు ప్రసన్నకుమారి లు మాట్లాడుతూ 15వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పి షేక్ రహమత్ బీ ని సి. ఓ.లక్ష్మి కుమారి 30వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకుంటే సిఆర్పి గా నిన్ను తొలగిస్తానని, ఎంత పని చేసినా 0% చూపిస్తానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎవరు ఏమి చేయలేరు. నీ శాలరీ కూడా రాకుండా నేను ఆపుతాను అని సి.ఓ లక్ష్మీ కుమారి బెదిరించడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయమై ఆర్పి లలో చర్చ జరుగుతుండగా 28వ వార్డులో విధులు నిర్వహిస్తున్న భవాని అందరికీ తెలియజేసిందని, మాట్లాడిందని ఆఫీసు దగ్గరికి వచ్చిన సందరరేలో గొంతు పట్టుకుని మెడకు చున్నిని చుట్టి లాగి చెప్పలేని పదజాలంతో తిడుతూ వెంట్రుకలు పట్టుకుని చెంప మీద కొట్టడం జరిగింది. ఆ తర్వాత చేతివేలు ను విరవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ ఘటనల వలన ఆర్పీలలో భయం నెలకొంది. కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే సి.ఓ లక్ష్మీకుమారిపై చర్యలు తీసుకోవాలని వెంటనే సీఆర్పీలలో ఉన్న భయాన్ని పోగొట్టేలా చూడాలని కోరుతున్న గత 15 రోజుల నుండి అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నేడు పై అధికారుల సూచన మేరకు వారం రోజుల్లో కచ్చితంగా సి ఓ లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయడంతో సిఆర్పిలంతా ఆత్మగౌరవంగా చేసిన పోరాటం విజయం సాధించిందని ఈ విజయానికి కారకులైన సిఆర్పిల అందరికీ ఏపీ మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం సిఐటియు గా ధన్యవాదాలు తెలియజేస్తూ అధికారులు చెప్పినట్లుగా చర్యలు వారం రోజుల్లో తీసుకోకపోతే మళ్లీ ఉద్యమం బాట తప్పదని అందరూ ఐక్యంగా ఉంటే ఏ సమస్యను అయినా సాధించుకోవచ్చని ఈ విజయం ఒక ఉదాహరణగా చెప్పుకుని విధులలోకి వెళ్తున్నామని హర్షధ్వానాలతో నిరసనను విరమించడం జరిగింది.

## " చింతకుంట్ల గ్రామ టీడీపీ నేత గోవిందిన్నె బ్రహ్మానందరెడ్డి మృతికి మంత్రి ఫరూక్ నివాళి"



**గోస్పాడు ప్రతినిధి:: జులై 04 (పల్లె వెలుగు)** గోస్పాడు మండలం ఎం.చింతకుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు గోవిందిన్నె బ్రహ్మానంద రెడ్డి గారు అకాల మ ృతి చెందిన దుర్వార్త తెలుసుకుని తీవ్ర దిగ్రారేతి చెందిన రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి. ఫరూక్ , వారి స్వగ ృహానికి చేరుకొని మ ృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**రుద్రవరం.పల్లె వెలుగు :** తెలుగుజాతి పౌరుష ప్రతీక, స్వాతంత్ర్య సంగ్రామం విప్లవ జ్యోతి, బ్రిటిష్ మహా సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో రుద్రవరంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్లో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం కార్యదర్శి మరియు స్కూల్ కరస్పాండెంట్ బి జబ్బార్ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రుద్రవరం మండలం విద్యాశాఖ అధికారి పి వీర రాఘవయ్య మరియు ఉపాధ్యాయ బ ృందం విద్యార్థి బ ృందం తో కలిసి చైతన్య స్కూల్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల అర్పించి స్కూల్ నుండి విద్యార్థులు జాతీయ పతాకాల తో అల్లూరి సీతారామరాజు చిత్రపటంతో ర్యాలీగా శివాలయం వీధి మీదుగా అమ్మవారి శాల సర్కిల్ వద్దకు చేరుకొని మానవహారంగా భారత్ మాతాకీ జై, వందేమాతరం, విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కి జై, జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో సూర్తిగా నిలిచి అల్లూరు సీతారామరాజుకి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ మేడ ప్రసాద్, ఉపాధ్యాయులు హుసేని క్రైను సా బేగం, శశి భాయ్, విజయలక్ష్మి, సౌజన్య, శ్రీవాణి ,భాగ్యశ్రీ, మహాలక్ష్మి, శ్రావణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బనగానపల్లె లో మొహరం వేడుకలు ఎనిమిదవ రోజు ఘనంగా...



**బనగానపల్లె ప్రతినిధి:: జులై 04 (పల్లె వెలుగు)** బనగానపల్లె వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి స్వగ ృహం నుంచి మొహరం వేడుకలు 8వ రోజు సందరరేగా బనగానపల్లె పట్టణంలోని ఆస్థానం హజరత్ అబ్బాస్ , షాహజాద ఖాసీం ఆషూర్ ఖానా లలో పూల చాదర్ లు సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించిన బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి , బనగానపల్లె ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు....

## నంద్యాల ఎంపీ బై రెడ్డి శబరి, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ని కలసిన డోన్ బీజేపీ నాయకులు



**డోన్ ప్రతినిధి:: జూన్ 04 (పల్లె వెలుగు)** డోన్ పట్టణానికి విచ్చేసిన నంద్యాల పార్లమెంట్ ఎంపీ. బై రెడ్డి శబరి ని,డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కి బీజేపీ నాయకులు గణ స్వాగతం పలికి పూల మాలలు శాలువాలతో సతకరించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో ని బహరించారు, అలాగే డోన్ లో పలు రైల్వే సమస్య ల గురించి వారి ద్రుష్టి కీ తీసుకోని వెళ్లారు వారు సానుకూలంగా స్పంచారు, త్వరలో పరిష్కారం చేస్తాము అని అన్నారు, ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య,ఎస్టి మోర్చా రాష్ట్ర సభ్యులు మెడసారి శివశంకర్, మహేశ్వరీ,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కె.సి. మద్దిలేటి, కే.నాగార్జున,ఆవుకు వెంకటేశ్వర్లు, యువనాయకులు రాజపుత్ కమలేష్,ఉమ్మాజీ, దేవేంద్ర, రామచంద్ర నాయుడు, భరణచంద్ర శేఖర్, ముదిరాజ్ లక్ష్మి నారాయణ, ఆరబోలువీరేష్, హెచ్. కె. హరి నాయుడు,శాక్షా వలి బాషా మరియు బీజేపీ నాయకులు పాల్గొన్న రు.



## ఈడీ విచారణపై స్పందించిన నిర్మాత అల్లు అరవింద్

ఈడీ విచారణపై ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. 2017లో ఓ ప్రాపర్టీలో ఒక మైనర్ వాటాదారుడి భాగాన్ని తాను కొనుగోలు చేశానని ఆయన తెలిపారు. ఆ ప్రాపర్టీకి సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి కొన్ని సమస్యలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆ మైనర్ వాటాదారుడు బ్యాంకు నుంచి రుణం తీసుకొని చెల్లించలేదని ఆయన పేర్కొన్నారు. అకౌంట్స్ బుక్లో తన పేరు ఉండటం వల్ల ఈడీ విచారణకు పిలిచిందని ఆయన వెల్లడించారు. బాధ్యత గల పౌరుడిగా తాను విచారణకు హాజరయ్యానని తెలిపారు. ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని అల్లు అరవింద్ తెలియజేశారు.

## శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలను అభివ ృద్ధి చేయాలి.

### ప్రజలకు అత్యవసరమైన గుండెపోటు, పెరాలసిస్, పాముకాటు, కుక్కకాటు లకు మందులను నిల్వ ఉంచాలి.

### సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్నా డిమాండ్.



**బేతంచెర్ల ప్రతినిధి:: జులై 04 (పల్లె వెలుగు).** బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలను అభివ ృద్ధి చేయాలని డి.సి.హెచ్.ఓ జిల్లా వైద్యాధికారిని డాక్టర్ లలితను బేతంచెర్ల వైద్యులు సాగరిక, వెంకటేశ్వర్లు వారికి స్థానిక వైద్యశాల నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ వినతి పత్రాన్ని అందజేసి అనంతరం మాట్లాడుతూ బేతంచెర్ల మండల ప్రజలకు అత్యవసరమైన గుండెపోటు, పెరాలసిస్ మందులను శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో నిల్వ ఉంచాలని అదే విధంగా వర్షాకాలంలో పొలాల్లో పనిచేసుకునే రైతులు,వ్యవసాయ కూలీలు ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల ముందు జాగ్రత్తగా ఏ ఒక్కరీ ప్రాణం పోకుండా,అవసరమైన మందులను నిల్వచేసి, కుక్కకాటుకు సరిపడ టీకాలను అందుబాటులో ఉంచాలని, పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు రవాణా ఖర్చులతో అత్యంత భారమైన పోస్టుమార్టం ను బేతంచర్ల ప్రభుత్వ వైద్యశాలలోనే నిర్వహించాలని, ప్రజల సౌకర్యార్థం ఎక్స్రే తో పాటుగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, బేతంచర్ల ప్రభుత్వ వైద్యశాలను అభివ ృద్ధి చేయాలని కోరారు.

## కార్యకర్తే అధినేత

### కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు.



**ఆదోని పల్లె వెలుగు జూలై 4** ఆలూరు నియోజకవర్గం త్రీ మెన్ కమిటీ సభ్యులు కర్నూలు జిల్లా పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మరియు కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు మరియు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కరెడ్డి ఆలూరు కు వెళ్తూ కాసేపు ఆదోనిలోని మారుతి నాయుడు కార్యాలయం సందర్శించడం జరిగింది.ఆదోనిలో జరుగు తొలి అడుగు సుపరిపాలన మరియు ఆదోని నియోజకవర్గం కార్యకర్తల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం నందు యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతీ నాయుడు,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ చౌదరి టిడిపి నాయకులు మల్లికార్జున లోకేష్ వినయ్ పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపాడు నీళ్లు వదలాలని కదం తొక్కిన రైతాంగం..







**గేట్ల వద్దకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు.**
**రైతులకు పోలీసులకు మధ్య తోపులాట,**
**రైతుసంఘాల నాయకులు అరెస్టులు**
**అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు నీళ్లు విడిచే వరకు వెళ్ళమని బిస్మించి కూర్చున్నరైతాంగం .**
**పోలీసుల జోక్యంతో ఇరిగేషన్ అధికారులు రైతుల వద్దకు వచ్చి హామీ.**
**ఇరిగేషన్ అధికారుల హామీతో ఆందోళన విరమణ.**
**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు వెంటనే నీళ్లు వదలాలని గత నాలుగు రోజుల నుండి సంబంధిత అధికారులను అడుగుతున్న అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్నందువల్ల రైతులందరూ పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తడానికి వెళ్లగా 80 బన్నూరు వద్ద రైతు నాయకులను మరియు రైతులను పోలీసు అధికారులు అడ్డుకోవడంతో సుమారు గంట పాటు రైతులకు పోలీసులకు మధ్య తోపులాట వాగ్వాదం జరిగినది. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులను పోలీసులు బలవంతంగా పోలీస్ వాహనాల్లో ఎక్కించగా రైతులు పోలీసు వాహనాలకు అడ్డంగా పండుకొని నిరసన వ్యక్తం చేయడంతో అయితే చేసేదేమీ లేక పోలీసులు ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేసి ఇరిగేషన్ అధికారులని రైతుల వద్దకు పిలిపించడం జరిగింది.. రైతుల వద్దకు వచ్చినటువంటి ఇరిగేషన్ ఏఈ గారు సీఈఓ గారితో ఫోన్లో మాట్లాడి వారం రోజుల కల్లా పోతిరెడ్డి పాలధార నీళ్లు ఎత్తుతామని హామీ ఇవ్వగా, అలా ఒప్పుకునే ప్రసక్తి లేదని వెంటనే నీడు విడుదల చేయాలని 854 అడుగులు దాటి 15 రోజులు అవుతున్న నీళ్లు విడుదల చేయకపోవడంతో నంద్యాల జిల్లాలతో పాటు రాయలసీమ జిల్లాలోని అన్ని జిల్లాలకు అన్యాయం జరుగుతుందని రైతులు పోలీస్ అధికారులతో ఇరిగేషన్ అధికారులతో వాగ్వేదం చేశారు. మరో మారు ఇరిగేషన్ అధికారులు ఎస్సీ గారు ప్రభుత్వంతో మాట్లాడి కచ్చితంగా వారం రోజుల లోపే నీళ్లు విడుదల విడుదల చేస్తామని చెప్పగా రైతు సంఘాల నాయకులు ఆరో తేదీ సాయంత్రంలోగా నీళ్లు ఈ విడుదల కార్నిపక్షంలో ఏడో తేదీన జిల్లా వ్యాప్తంగా రైతు సంఘాలు రైతు లందరూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తారు అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ సందరరేగా జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సహాయ కార్యదర్శులు టి. రామచంద్రుడు, టి .వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు, వీరన్న సురేష్ రామక ృష? రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు, .ఫకీర్ సాహెబ్, , కర? .శీను. రాము. బాలయ్య,. కెవిపిఎస్ నాయకురాలు రంగమ్మ, ఈశ్వరమ్మ.. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షుడు, సోమన్న , సీడు రైతుల నాయకులు రామ సుబ్బారెడ్డి గారు సిఐటి నాయకులు రణధీర్, రాజు, గోపాలక ృష? మరియు జిల్లాలోని రుద్రవరం గోస్పాడు, మహానంది ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లె, బేతంచెర్ల, మిడుతూరు, నంద్యాల , పాణ్యం, నందికొట్కూరు మండలాల రైతులు రైతు సంఘాల నాయకులు యాలూరు రామసుబ్బారెడ్డి సొసైటీ మాజీ డైరెక్టర్. వెంకట స్వామి గౌడ్ రాము.పాల్గొన్నారు ఈ సందరరేగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 854 అడుగులు ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు విడుదల చేయాలని నిబంధనలు ఉన్న, నిబంధనలను తుంగలో తొక్కి ఇరిగేషన్ అధికారులు మరియు నీటిపారుదల శాఖ మంత్రి , రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు వదలకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందువల్ల రైతులే స్వయంగా గేట్లెత్తే కార్యక్రమానికి తరలి వచ్చారని, తమ లోపాన్ని సరిదిద్దుకొని ప్రభుత్వం సాగు నీరు ఇవ్వమని అడగడానికి వచ్చిన రైతుల పైన దౌర్జన్యం చేసి బలవంతంగా పోలీస్ జూపాడు బంగ్లాస్టేషన్లకు తరలించడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ జిల్లాలను సాగునీటి విడుదల విషయంలో, మరియు మద్దతు ధరలకే పంటలు కొనుగోలు చేసే విషయములో, పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విషయంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, రాయలసీమ రైతాంగానికి అన్ని విషయాల్లో నష్టం జరుగుతున్న జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీలు గుడ్లప్పగించి చూస్తున్నారే కానీ సకాలంలో స్పందించి సాగునీటి విషయాన్ని మరియు గిట్టుబాటు ధర సమస్యలను పరిష్కరించడం లేదు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో విడుదల చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఐతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తు ఆందోళన చేస్తాము అందుకు ప్రభుత్వానిదే బాధ్యత అని మాట్లాడారు. అనంతరం పోలీసులు అధికారులు రైతులందరిని బంగ్లా పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి.

## స్వామి వివేకానంద వర్ధంతి.



బేతంచెర్ల ప్రతినిధి:: జులై 04 ( పల్లె వెలుగు). బేతంచెర్ల యువమోర్చాఅధ్యక్షుడు కుంచ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అల్లురి సీతారామ రాజు,యువతకు సూర్తే దాత స్వామి వివేకా నంద లకు పుష్పాంజలి ఘటించారు జై శ్రీ రామ్ భారత్ మాతాకి జై అంటు నినదించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటం, దేశ స్వాతంత్రానికి ఎంతో ఉపయోగపడిందని తెలియజేశారు. అలానే స్వామి వివేకానంద చికాగో ప్రయాణం మరియు వారి సందేశం,వారి గురువుల నుండి, వారు పొందిన విద్యా విలువలను,సభ్యులకు వివరించడం జరిగింది. అనంతరం నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత అతి చిన్న వయసులోనే దేశం కోసం తుది శ్వాస విడిచిన వీరి ఇరువురిని ఆదర్శంగా తీసుకొని, దేశ ప్రగతికి అభ్యున్నతికి పాటుపడాలని వివరించారు కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షుడు మెకానిక్ రమణ, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రవిశంకర్ నాయుడు, కార్యదర్శి టైలర్ రాముడు సముద్రాల మణికంఠ, బూత్ కమిటీ అధ్యక్షుడు ఎల్ఐసి శ్రీనివాసులు, బిజెపి కిసాన్ మోర్చాసీనియర్ నాయకులు బాలరాజు, శివరాం రెడ్డి ,మనోహర్ బిజెపి కార్యకర్తలు మధు,మద్దిలేటి స్వామి,నూర్ అహ్మద్ యువమోర్చా ఉపాధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు.చివరగా బిజెపి బాలరాజు సభ్యులందరితో వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ తో ఈ యొక్క కార్యక్రమం ముగిసినందని తెలిపారు.

## ఈర్లదిన్నె గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్



సి బెళగల్ పల్లె వెలుగు జూలై 4 సిబెళగల్ మండలం ఈర్లదిన్నె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మూడవరోజు నిర్వహించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ఐటి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్.కేడీసీసీ చైర్మన్ డి విష?వర్ధన్ రెడ్డి. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు.సి బెళగల్ మండలం ఈర్లదిన్నే గ్రామం నందు బూత్ నెంబర్ 14,15 లో బెళగల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ప్రతినెల ఒకటో తేదీన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వ ృద్ధులు,వితంతువులకు 4000 రూపాయలు,దివ్యాంగులకు,కుష్టి వ్యాధిగ్రస్తులకు 6000 పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లను ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ప్రతి ఒక్క తల్లి అకౌంట్లో 15 వేల రూపాయలను జమ చేయడం జరిగింది.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.రైతు సంక్షేమం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాబోయే రోజుల్లో 20000 రూపాయలను జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ,అలాగే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ప్రజలకు నిద్రలేకుండా చేసినటువంటి ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం జరిగింది, కార్యక్రమం లో పోలకల్ అమర్, వెంకటేశ్వరెడ్డి సీను పెద్దయ్య మరియు బూత్ కన్వీనర్లు,బూత్ ఇంచార్జీలు,గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# వక్ఫ్ బిల్లు రద్దయ్యేవరకు పోరాడుతాం, ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కు మెమోరాండం.




పల్లె వెలుగు నంద్యాల. వక్ఫ్ సవరణ 2025 చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా 03.07.2025 వ తేదీన దేశం లోని అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ను కలిసి వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ నేపధ్యంలో నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాదీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా ని కలిసి వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ మెమొరండం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్ ఎండి అబులైస్, ఎస్ అబ్దుల్ సమద్ మరియు కో కన్వీనర్ మస్తాన్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం 2025 %--% ముస్లిం హక్కులపై దాడి అని, వక్ఫ్ చట్టం 1995కు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలు ఎంతో ప్రమాదకరమైనవిగా ఉన్నాయని. ఇవి ముస్లింల యొక్క ఆస్తులపై ఆధిపత్యాన్ని దెబ్బతీసే ప్రయత్నంగా ఉన్నాయని, ఈ సవరణలు వక్ఫ్ బోర్డు అధికారాలను తగ్గించడమే కాకుండా, ప్రభుత్వానికి మరిన్ని అధికారాలను ఇచ్చేలా ఉన్నాయని అన్నారు.

ఇది భారత రాజ్యాంగంలోని మైనారిటీల హక్కులకు విరుద్ధం. ముస్లిం ఆస్తులపై నియంత్రణను ప్రభుత్వ హస్తక్షేపంగా మార్చే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలి. ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా ముస్లిం సంఘాలు, మతపరమైన నేతలు, హక్కుల కార్యకర్తలు ఒక్కటిగా ఉండి వ్యతిరేక ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు.

ముఖ్యాంశాలు.

1.వక్ఫ్ బోర్డుల అధికారాలు తగ్గింపు. 2.ప్రభుత్వ నియంత్రణ పెరుగుతుంది. 3.ముస్లింల ఆస్తులపై ప్రభావం. 4.రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకం. నేడు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో, తహసీల్దార్ స్థాయి నుంచీ కేంద్ర స్థాయివరకు నిరసనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సవరణలను వెనక్కి తీసుకునే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.

# తుంగభద్ర డ్యాం క్రస్ట్‌గేట్ల ఎత్తివేత..

**20 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల**
**10తేదీన ఎల్లెల్సీకి నీరు విడుదల**

హొళగుంద. పల్లె వెలుగు జులై 04 తుంగభద్ర జలాశయం నుంచి అధికారులు బుధవారం నీటిని విడుదల చేశారు. డ్యాం గరిష' నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 75.100 టీఎంసీలకు చేరాయి. డ్యాం భద్రత ద ృష్ట్యా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయవద్దని నిపుణులు సూచించడంతో అధికారులు శు క్రవారం 20 క్రస్ట్‌గేట్‌లను రెండున్నర అడుగుల మేర ఎత్తి నదిలోకి 54,938 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష' నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1624.20 అడుగుల వరకూ నీరు చేరింది. నీటి పారుదల సలహా మండలి తీర్మానం మేరకు కాలువలకు నీటి విడుదల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలైంది. వివిధ సాగునీటి కాలువలకు 1,701 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి 27,441 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. కానీ ఈ ఏడాది క్రస్ట్‌గేట్‌లపై ఒత్తిడి ఉండకూడదని నెలరోజుల ముందే నీటిని వదులుతున్నారు. జలాశయం చరిత్రలో ఇంత ముందస్తుగా నదికి నీరు వదిలిన సందరాలు లేవని బోర్డు అధికారులు అంటున్నారు.ఎల్లెల్సీ కాలువ మరమ్మతుల నేపథ్యంలో తాత్కాలికంగా ఆలస్యం చేస్తున్నారు. ఈ నెల 10 తేదీ నాటికి కాలువలకు చిన్నపాటి మరమ్మతులన్నీ పూర్తి అవుతాయి. దీంతో అప్పటివరకు జలాలను నదికి వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10వ తేదీ నుంచి హెచ్చెల్సీతో పాటు ఎల్లెల్సీకి కరా?టక వాటా నీటిని వదలాలని అధికారులు నిర?యించారు.



## ప్రజలందరికీ మంచి పరిపాలన అందించే దిశగా ముందడుగు

**మూడవ రోజుఅలసందగుత్తి,సలకుల కొండ, బసరుకోడు గ్రామాలలో కార్యక్రమం.**



ఆదోని పల్లె వెలుగు జూలై 4 ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఆదోని మండలంలోని సలకొలకుండ, బసరకోడు, అలసందగుత్తి గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి స్థానిక నాయకులతో కలిసి ప్రతి వార్డుకు ప్రతి పల్లెకు కూటమి ప్రభుత్వం ఏడాది పరిపాలన గురించి చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాళ్ళ అభిప్రాయాలను అడిగి తెలుసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదోని టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆంధ్రప్రదేశ్ కురువ కురబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప,రాష్ట్ర టిడిపి కార్య నిర్వాక కార్యదర్శి శ్రీమతి గుడిసె ఆది క ృష?మ్మ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మదిరె భాస్కర్ రెడ్డి, ఉమ్మి సలీం,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, సలకుల కొండ ప్రతాప్ రెడ్డి,మురళి, మాధవ్, మండగిరి బాబురావు ,ఇంద్ర నగర్ వీరేష్,లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రజల వద్దకే రేషన్ బియ్యం.



## సర్పంచ్ అస్లాం భాష..

మహానంది, పల్లె వెలుగు ప్రజల వద్దకే వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆర్ఎస్ గాజులపల్లె గ్రామ సర్పంచ్ షేక్ అస్లాం భాషా పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎం సి ఫారం నందు డీలర్ బాబు ఆధ్వర్యంలో రేషన్ పంపిణి చేశారు. సర్పంచ్ అస్లాం భాష మాట్లాడుతూ.. ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో రేషన్ డీలర్ షాప్ ఉందని, ఎం సి ఫారం గ్రామం నుంచి రాను పోను నాలుగు కిలోమీటర్ల దూరం రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ అస్లాం భాషా, ట్రాక్టర్ ద్వారా రేషన్ బియ్యాన్ని ప్రతి ఇంటికి వద్దకు వెళ్ళి, పంపిణీ చేసి మానవతాన్ని చాటుకున్నారు. ప్రతి నెల నెల ఎంసీ ఫారం గ్రామం వద్దకు వెళ్ళి రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందరరేగా సర్పంచ్ కి ప్రజలు క ృతజ్ఞతలు తెలిపారు.



# నంద్యాల పట్టణ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ





## -జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం

## -ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైమ్. జూలై 04 .పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి వేళ మోటార్ సైకిల్ పై ప్రయాణించి రాత్రివేళ గస్తీని పర్యవేక్షించి సమయపాలన పాటించని మరియు అనుమానం ఉన్న వ్యాపార సముదాయాలు, బార్లు/వైన్ షాపులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో లిశ్రీనివాస్ సెంటర్,గాంధీ చౌక్,బంగారు అంగళ్ళ వీధి, హరిజన పేట పెద్ద బండ, బాలాజీ కాంప్లెక్స్, ఆర్టీసీ బస్టాండ్, విక్టోరియా రీడింగ్ రూమ్, బైరమల్ వీధి మొదలకు ప్రాంతాల్లో,రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో,మున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, ఎస్బిఐ కాలనీ, చిన్న చెరువు కట్ట, సింగ్ కాలనీ, టేక్కె, రెవిన్యూ క్వార్టర్స్ మొదలగు ప్రాంతాలలో తనిఖీ నిర్వహించారు.మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లిదేవ నగర్, విసి కాలనీ,గ్రౌండ్, చామకాలువ, ఎమ్మెస్ నగర్, రైల్వే స్టేషన్, మూల సగరం,బొమ్మల సత్రం తదితర ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందరరేగా రాత్రి వేళలో నంద్యాల పట్టణ కేంద్రంలోని పరిస్థితులను క్షుణ?ంగా పరిశీలించి,షాప్ లను మూసివేయించడం, అర్ధరాత్రి తిరుగుతున్న ఆకతాయిలను ప్రశ్నిస్తూ, ఈ వేళలో తిరగడానికి గల కారణాలు, అనవసరంగా తిరిగే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.రాత్రి పూట నేర నియంత్రణలో భాగంగా అనుమానం ఉన్న ఉన్న షాపులలో తనిఖీలు నిర్వహించడం,సమయపాలన పాటించని వ్యాపార సముదాయాలు, బార్లు మరియు వైన్ షాపుల తనిఖీలు చేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని, సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పట్టణ శివారు ప్రాంతాలలో పర్యటించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై చర్యలు మరియు రాత్రివేళ మద్యం సేవించి అనవసరంగా తిరిగే ఆకతాయిలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.రాత్రి పూట గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బంది మరియు అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆదేశాలు.





# ఆర్యవైశ్య సభ అధ్యక్షులుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన బుశెట్టి రాము



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూలై 4 ప్రొద్దుటూరు ఆర్యవైశ్యసభ అధ్యక్షులుగా ఎన్నికై నేడు ప్రమాణస్వీకారం చేసిన బుశెట్టి రాము అన్న ను కలసి శాలువతో సత్కరించిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ జనసేన సైనికులు హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాంకింగ్ ఉద్యోగాలపై అవగాహన



నంద్యాల ప్రతినిధి. జూలై 04 .(పల్లె వెలుగు ):నెరవాడ స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకింగ్ ఎగ్జామ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు.బ్యాంకింగ్ పరిశ్రమ అదుతేమైన ఉద్యోగ భద్రత మరియు వృత్తిపరమైన వృద్ధికి అనేక మార్గాలతో ఎంట్రీ-లెవల్ పదవుల నుండి ఎగ్జిక్యూటివ్ పాత్రల వరకు విస్తృత శ్రేణి కెరీర్ అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలో ఉన్న పిఓ మరియు క్లర్క్ తెలుగు ఉద్యోగాలకు సంబంధించినటువంటి అవగాహనను స్థానిక నంద్యాల బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ గారు, చీఫ్ మేనేజర్ నవీన్ , ఆర్బిఓ శ్రీధర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సాఫ్ట్వేర్, మల్టీ నేషనల్ కంపెనీస్ మొదలగు వాటితోపాటు బ్యాంకింగ్ రంగంలోనూ రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న జిల్లా సాయుధ బలగల అడిషనల్ ఎస్పి జి. చంద్రబాబు కి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీగా జి. చంద్రబాబు సుమారు రెండు సంవత్సరాల ఏడు నెలలు జిల్లాకు సేవలు అందించి ఏపీ జెన్కో విజయవాడకు బదిలీపై వెళ్తున్న సందరరేగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కానారేన్స్ హాల్ నందు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు బదిలీపై వెళు_న్న అడిషనల్ ఎస్పీ జి.చంద్రబాబు ని జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆలోన్స్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ , నంద్యాల టౌన్ లోని ఇన్స్పెక్టర్లు, ఎ ఆర్ అధికారులు వారి సిబ్బంది పూలమాలలో పుష్పగుచ్ఛములతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సాయుధ బలగాలకు అడిషనల్ ఎస్పీగా ఉన్న జి. చంద్రబాబు బదిలీపై వెళ్లడం కొంత బాధ కలిగిస్తున్నప్పటికీ కుటుంబానికి దగ్గరగా ఉంటూ విధులు నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుందని తెలియజేశారు.

1991 ఆర్ ఎస్ ఐ గా రిక్రూట్మెంట్ అయినప్పటి నుండి ఎస్ పి ఎఫ్, స్టేట్ ఇంటెలిజెన్స్ గ్రేహౌండ్స్, విజయవాడ సిటీ డి.ఎస్.పి. ఏ ఆర్ శ్రీకాకుళం, హోంగార్డ్ డిఎస్పీగా విధులు నిర్వహించడం జరిగింది. ఏ ఆర్ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొంది 2022 జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీగా ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు తనకు అప్పగించిన బాధ్యతలను నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. జిల్లాలో ఏ ఆర్ సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ అన్ని పండుగల బందోబస్తు విధులు మరియు వీఐపీ బందోబస్తులలో జిల్లాలోని ఫ్యాక్షన్ పికెట్ లలో సిబ్బంది కొరత లేకుండా చక్కగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ చంద్రబాబు తో పాటు నేను కూడా చాలా సందరాల్లో కలిసి పనిచేయడం జరిగిందని, అధికారులు తనకు అప్పగించిన బాధ్యతల నుండి ఏనాడు వెనకంజ వేయలేదని, నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేసే అధికారిగా మంచి పేరు అధికారుల నుండి సంపాదించుకోవడం జరిగిందని, చంద్రబాబు తో పనిచేసిన అనుభవాలను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు గుర్తుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద జావళి ఆలోన్స్ ఐపీఎస్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ కుమార్ , నంద్యాల టౌన్ ఇన్స్పెక్టర్లు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ అధికారులు రిజర్వు



ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిబ్బంది లేకపోతే పనులు చెల్లించేది ఎలా?

## తహసిల్దార్ ఫిర్యాదు తో సచివాలయ సిబ్బందికి నోటీసులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 5 : భూమి శిస్తుకు నీటి తీరువా పన్నులు చెల్లించేందుకు సచివాలయ కార్యాలయానికి వెళ్ళాం! అక్కడ సిబ్బంది లేరు పన్నులు చెల్లించేది ఎలా? అంటూ ఆ గ్రామ రైతులు మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని వెంటనే తహసిల్దార్ సంబంధిత ఇంచార్జ్ ఎంపీడీవోకు ఫోన్ చేసి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామానికి చెందిన గ్రామ రైతులు చెల్లించేందుకు ఈ నెల నాలుగో తేదీన సాయంత్రం 3 గంటలకు భోజనం గ్రామంలోని సచివాలయం కార్యాలయానికి చేరుకున్నారు. అయితే అక్కడ సచివాలయ సిబ్బంది ఎవరూ లేకపోవడంతో రైతులు తెల్ల మొహం వేశారు. అదేరోజు వెంటనే బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయానికి రైతులు చేరుకున్నారు. తాము పన్ను చెల్లిస్తామని సచివాలయ కార్యాలయానికి వెళ్తే అక్కడ ఎవరూ లేరని తాము పన్ను ఎవరికీ చెల్లదించాలని తాసిల్దార్ పద్మావతి తో చెప్పుకున్నారు. ఈ విషయంపై తాసిల్దార్ పద్మావతమ్మ వెంటనే స్పందించారు. ఇన్చార్జి ఎంపీడీవో రామకృష? వేణి తో మాట్లాడారు. సచివాలయంలో ఉండాల్సిన సిబ్బంది ఏమయ్యారు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఇన్చార్జి ఎంపీడీవోను తాసిల్దార్ ఆదేశించారు. ఈ విషయంపై ఇన్చార్జి ఎంపీడీవో రామ కృష?వేణి శుక్రవారం సంబంధిత సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ఈ విషయంపై మూడు రోజు లోపల సంజాయిషీ ఇవ్వకపోతే మీపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని రామకృష? వేణి సచివాలయ సిబ్బందికి పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు. సచివాలయ సిబ్బందికి నోటీసులు పంపిన విషయాన్ని జిల్లా కలెక్టర్ తోపాటు నంద్యాల డిఎల్పిఓ సంబంధిత పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. రైతులు పన్నులు చెల్లించేందుకు సచివాలయ కార్యానికి వస్తే సిబ్బంది లేకపోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఏమైపోయినట్లు అంటూ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నీటి తీరువా పన్నులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉన్నతాధికారులు పదేపదే విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ సంబంధిత క్రింది స్థాయి సిబ్బంది ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి.

# కొలిమిగుండ్ల మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి :- రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు కొలిమిగుండ్లకు విచ్చేయడం జరిగినది వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం కొలిమిగుండ్ల మండలంలో కొలిమిగుండ్ల గ్రామంలో నిర్వహించడం జరిగినది. రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి దిశలోకి ముందుకు పోతూ ఉంది, అంతేకాకుండా రాష్ట్రానికి పెట్టుబడులు తెప్పించడమే కాకుండా రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అనే కార్యక్రమం పై తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకుంది అంటూ రాష్ట్ర మంత్రివర్యులు చెప్పడం జరిగినది. అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం అనే పథకాన్ని నారా చంద్రబాబునాయుడు చదువుకునే పిల్లలందరికీ ఇంట్లో ఎంతమంది ఉంటే వాళ్ళందరికీ తల్లికి వందనం అనే పథకాన్ని వేయడం జరిగింది. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు, అప్పటి ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఫించను డబల్ చేసి వెంటనే ఇవ్వడం జరిగినది అంతేకాకుండా దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు6000. రూపాయలు ఫించను ఇస్తూ, పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇస్తున్నది మన తెలుగుదేశం పార్టీ. అదే విధంగా ఎన్నికలలో ఇచ్చినటువంటి మరొక హామీ దీపం పథకం ఈ పథకం కింద నిరుపేదలకు లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్ పంపిణీ చేయడం జరిగినది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తారీకు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభం చేస్తారు. పేదవారికి పట్టెడన్నం కోసం మూతపడిన అన్నా క్యాంటీన్లను తెరిపించి పునరుద్ధరణ చేసి పేదవారికి ఐదు రూపాయలకే భోజనం కల్పించడం జరిగినది. రాష్ట్రంలో గుంతలు లేని గుంతల రహిత రోడ్డే లక్ష్యంగా పెట్టుకుని రోడ్ల మరమ్మత్తులు చేయిస్తూ కొత్త రోడ్లను వేయిస్తూ వాటిక ఏ వ్యయం 86 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ అదేవిధంగా సెల్లులకు 200 యూనిట్లు ఉచితం చేనేతల పవర్ లూమ్స్కు 500 హ్యాండ్లూమ్స్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వం ప్రాజెక్టుల పునరుద్ధరణ పోలవరం పోర్టులు అమరావతి స్టీల్ ప్రాజెక్టులు అనే వాటిని లక్ష్యంగా పెట్టుకొని ప్రాజెక్టుల నిర్మిస్తూ వెళ్తూ ఉన్నది మన తెలుగుదేశం ప్రభుత్వం. అదేవిధంగా కొలిమింగుడ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సీసీ రోడ్డును శంకుస్థాపన చేస్తూ రాష్ట్రం మౌలిక సదుపాయాల భవనాల శాఖ మంత్రివర్యులు మాట్లాడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు మూల రామేశ్వర్ రెడ్డి, సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివరామిరెడ్డి, నాగేష్ రెడ్డి, అందే రాము, బొట్టు స్వామి, టైలర్ రాముడు, ఉలవల ప్రసాదు, చంద్ర, మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# మహానందిలో తొలి ఏకాదశి వేడుకలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మహానందిలో కొలువైన మూల మూర్తులకు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, తిరుమంజనములు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏకాదశి రోజున స్వామి, అమ్మవార్లకు కేవలం ఫలాలు మాత్రమే నివేదనగా సమర్పిస్తామని తెలిపారు. క్షేత్రంలోని గరాలేయం, అంతరాలయం,ముఖమండపం, మండపాలు, ధ్వజస్తంభం, రాజగోపురంతో సహా పలు గోపురాలను విశేషమైన మూలికా ద్రవ్యాలతో, ఆలయ శుద్ధి కార్యక్రమాలను భక్తుల సహకారాలతో నిర్వహించడం జరుగుతుందన్నారు.

# శ్రీశైలం ఆన్లైన్లో మల్లన్న ఉచిత స్పర్శ దర్శనం టోకెన్లు





## సామాన్య భక్తుల సౌకర్యార్థం జులై 1న తిరిగి ప్రారంభమైన ఉచిత స్పర్శ దర్శనం ఉచిత స్పర్శ దర్శనానికి భక్తుల నుంచి అనూహ్య స్పందన ఉచిత స్పర్శ దర్శనాలలో భక్తులు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ఆన్లైన్లో టోకెన్లు జారీ

పల్లె వెలుగు శ్రీశైలం... నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో మల్లన్న భక్తుల సౌకర్యార్థం జులై 1వ తేదీ నుంచి ప్రారంభించబడిన మల్లన్న ఉచిత స్పర్శదర్శనానికి భక్తులనుంచి అనూహ్య స్పందన లభించిదని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఉచిత స్పర్శదర్శనం పున:ప్రారంభించిన రోజున పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి వారి అభిప్రాయాలను అడగడం జరిగిందన్నారు భక్తులందరు కూడా ఉచిత స్పర్శదర్శనం ప్రారంభం పట్ల ఎంతో సంత ృప్తివ్యక్తం చేశారన్నారు రానున్న రోజుల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మల్లన్న స్వామిని భక్తులకు అతి చేరువగా చేర్చే విధంగా ఆలోచనను రూపొందించారు.ఇక మీదట నుంచి స్వామివారి ఉచిత స్పర్శ దర్శన టోకెన్లను ఆన్లైన్ ద్వారా కూడా అందిస్తున్నట్లు శుక్రవారం రోజు ఆలయ పరిపాలన భవనం నందు ఏర్పాటుచేసిన అన్ని విభాగాల యూనిట్ అధికారులు మరియు పర్యవేక్షకుల సమావేశంలో వెల్లడించారు ఉచిత స్పర్శదర్శన టోకెన్లను ఆన్లైన్లోలో అందుబాటులో ఉంచాలని నిర?యించడం జరిగిందన్నారు ప్రస్తుతం స్పర్శదర్శనం టికెట్లు మరియు ఆయా ఆర్జితసేవాటికెట్లను పొందినట్లుగా భక్తులు ఉచిత స్పర్శదర్శనం టోకెన్లను సైతం ఆన్లైన్లో పొందవచ్చు అని తెలిపారు....



## మహానందీశ్వరుని సేవలో సబ్ డిఎఫ్ఓ పూజలు.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో కడప జిల్లా సబ్ డీఎఫ్ఓ మదన్ మోహన్ రెడ్డి పూజలు నిర్వహించారు. శుక్రవారం టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. సబ్ డీఎఫ్ ఓ వెంట మహానంది డిఆర్ఓ హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.... శ్రీశైలం జలాశయంకి కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుండి 1,24,610క్యూసెక్కుల వరద నీరు.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 1.24.610 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా మొదలవ్వలేదు అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 876.30 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 169.8650 టీఎంసీలుగా ఉంది.

## మోహరం ప్రశాంతంగా చేసుకోవాలి : ఎస్ ఐ



హొళగుంద. పల్లె వెలుగు జులై 04 మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని హొళగుంద ఎస్ ఐ దిలీప్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో శుక్రవారం ఆయన గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మొహర్రంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. రాజకీయ కక్షలను ద ృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేననని తెలిపారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజన ప్రాంతంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పధకాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల నియోజకవర్గంలో అబండాం తాండ సుగాలి మెట్ట వద్ద గల మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలను రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శించి విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ వారందరితో మాట్లాడుతూ వారికి ప్రభుత్వం తరపున అందిస్తున్న తల్లికి వందనం పథకం నిధులు తమ తల్లుల ఖాతాలో జమ అయ్యాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మరియు ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగులు పుస్తకాలు డ్రెస్సుల నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా వారి చదవు ఎలా సాగుతుందని టీచర్లతో అడిగి తెలుసుకొని విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి పిల్లలందరూ చక్కగా చదువుకోవాలని ఈ సందఠరేగా మంత్రి ఫరూక్ వారికి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద గిరిజన విద్యార్థులు చదుకునే ఈ స్కూల్ నందు మధ్యాహ్న పథకం క్రింద పిల్లలకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. అన్నం పప్పుతో పాటు అందించాల్సిన గుడ్డు మరియు చిక్కి అందించకపోవడంతో విద్యాశాఖ అధికారులకు వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశాలు జారిచేశారు .

ఈ కార్యక్రమంలో మార్కొఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామి నాయక్ , ఎమ్మార్వో , ఎంపీడీవో , ప్రభుత్వ అధికారులు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల



విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ , రాజేష్ , గోవింద నాయుడు , మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్ , విజయ్ నాయక్ , కార్తీక్ నాయక్ , గ్రామ పెద్దలు , మహిళలు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంఘం నందు సంవత్సరం ( ఐవైసీ2025) అవగాహన సదస్సు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలోభాగంగా ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు ఎరువులు వాటి గురించి పంపకాలపై ఎటువంటి లోటు లేకుండా అందించేందుకు సహకార సంఘాలు క ృషి చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది, ఇందులో భాగంగామరియు లోన్లు ఇవ్వడం జరిగినది అంతేకాకుండా గడివేముల జిల్లా పరిషత్ స్కూల్లో స్కూలు విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి అయిన శ్రీ ఎన్ రామాంజనేయులు మరియు సహకార అధికారి జిల్లా కార్యాలయం అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీ జానకి రాములు మరియు నంద్యాల డిసిసిబి బ్యాంక్ మేనేజర్ బాషా సబ్ డివిజన్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఎస్ తిరుపాలయ్య, ఫక్రుద్దీన్, సంధాని గడివేముల సహకార సంఘ సీఈఓ ఆదినారాయణ మరియు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగినది

## పెసరవాయి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పెసరవాయి సూపర్ పాలన కార్యక్రమంలో కార్యకమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, వివరించిన పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి లిగౌరు చరిత రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివ ృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి,ప్రశాంతి, బొల్లవరం సుభద్రమ్మ, దేశం సత్యనారాయణరెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, క ృష? యాదవ్, మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు.

## మొహరం పండుగ సందర్భంగా పిర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే చరిత రెడ్డి.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని పెసర వాయి గ్రామంలో మొహరం పండుగ సందఠరేగా నమ్మినవారికి కొలిచేవారికి కొంగు బంగారంలా కోరికలు తీర్చే పిర్ల ను దర్శించుకున్న పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి, అపూర్వ స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో మల్లేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు మండల నాయకులు గడివేముల ఎస్ఐ సిసి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

## జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ కి ఘనంగా సన్మానం

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 4 కర్నూలు జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులుగా మహబూబ్ బేగ్ ఎన్నికైన సందఠరేగా పట్టణంలో మహబూబ్ బేగ్ నివాసం రవికుమార్ రెడ్డి,రవికుమార్,మాసుమ్,రాజు ఆయనను ఘనంగా సన్మానించారు.



## బస్సుల కొరతతో విద్యార్థుల అవస్థలు..




మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ఏడాది మూడు బస్సులు నడిపిన ఆర్టీసీ అధికారులు ఈ ఏడాది రెండు బస్సులు మాత్రమే నడుపుతూ ఉండటంతో, విద్యార్థుల అవస్థలు ప్రాణాంతకంగా మారాయి. గాజులపల్లె, మహానంది, సీతారామపురం మార్గాల్లో కేవలం ఈ ఏడాది రెండు అస్సలు మాత్రమే నడుస్తున్నాయన్నారు. 40 మంది విద్యార్థులు పట్టే బస్సులో, వందలోపు విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల డోర్ల వద్ద నిలబడి ప్రయాణించాల్సి వస్తుందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, బిక్కు బిక్కుమంటూ, ప్రయాణం సాగిస్తున్న విద్యార్థులను చూసి వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే పేద విద్యార్థులు.. చదువుకునే ఆకాంక్షతో సర్కారు బడుల్లో చదువుతున్నా.. సమయానికి గ్రామాల నుంచి బస్సులు రాక తరగతుల సమయానికి హాజరు కాలేక అవస్థలు పడుతున్నారని విద్యార్థులు తెలిపారు. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి రెండు బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఫలితంగా స్కూళ్లకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి, మరో బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థుల, తల్లిదండ్రులు కోరుతున్నారు.



# 1 సుపరిపాలనలో తొలి అడుగు






## శ్రీ శక్తి భవనం ఎన్ ఆర్ జి ఎస్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం,,,,, ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,,,,

**నందవరం పల్లె వెలుగు జూలై 4** కర్నూలు జిల్లా నందవరం మండలంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం సభ్యులు డాక్టర్ బీవి జయనాగేశ్వర రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా నందవరం ఎస్సి కాలనీలో 30 లక్షల రూపాయలతో రోడ్లు నిర్మించారు ఇచ్చిన మాట నిలబెట్టుకునే బీవీ మోహన్ రెడ్డి ది అని నిరూపించిన మన లెజండ్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి నందవరం ఎస్సి కాలనీ తెలుగు దేశం కార్యకర్తల తరుపున కాలనీ వాసుల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ తెలుగు దేశం పార్టీ అంటేనే అభివృద్ధి. మన ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసిం వలి, సహకార సంఘం సొసైటీ చైర్మన్ గోపాల్, నాగరాజ్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పవతి, ఎమ్మార్వో శ్రీనివాసులు ,వెలుగు ఏపిఎం రాఘవేంద్ర, సీసీలు ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు, కనక వీడు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈ రన్న , ఎర్రన్న, ఎస్పై ఎం కేశవ్, తదితరులు పాల్గొన్నారు




## సీసీ రోడ్డును పరిశీలించిన పంచాయతీ రాజ్ శాఖ డిఈ ఏఈ



**గూడూరు పల్లె వెలుగు జూలై 4** గూడూరు మండలం పొనకల్ గ్రామంలో 35 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ డీఈ కర్రన్న ఏఈ నాగరాజు తో కలిసి పరిశీలించారు నాణ్యతలో రాజులేకుండా పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు

## 10 వ తరగతి మార్కుల లిస్ట్ పోయినది సహకరించండి



**రాజుపాలెం మండలం పల్లె వెలుగు జూలై 4** గుండ్లదుర్తి వెంకట వరుణ్ కుమార్ రెడ్డి %వా/నా% గుండ్లదుర్తి దస్తగిరి రెడ్డి %=/నా% డి. నెం:1/41-%దీ%, గోపయపల్లె గ్రామం, రాజుపాలెం మండలం, %నూ=% కడప జిల్లా, %ూా%. నా 10 %ష్ట్ర% మార్కులిస్ట్ మెమో (రోల్ నెం:2321103422) ఒరిజినల్ పోయినది. దొరికినవారు తెలుపగలరు. సెల్ నెం: 99895 93857

## ప్రజా ప్రతినిధిగా రోశయ్య గొప్ప సేవలందించారు :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 04 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు.కలెక్టర్ రాహుల్ శర్మ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు.రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు. సుదీరె కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాంటూ జేబులో పేలిన మొబైల్ ఫోన్





**రంగారెడ్డి జిల్లా: పల్లె వెలుగు దినపత్రిక** రాజేంద్రనగర్ నియోజకవర్గం, అత్తాపూర్ సమీపంలోని శ్రీనివాస్ అనే యువకుడు వివో ఫోన్ వాడుతున్నాడు. తన ప్యాంటు జేబులో పెట్టుకొని బైక్ పై వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా ఫోన్ హీటెక్కి మంటలు రావడంతో వెంటనే జేబులో నుంచి ఆ ఫోన్ బయటకు తీశాడు. అప్పటికే ఫోన్ హీట్ వల్ల తీవ్రంగా కాలు కాలింది.వెంటనే స్థానికంగా ఉన్న హాస్పటల్ కి వెళ్ళాడు. వైద్యం చేసిన డాక్టర్ తన తొడ పైభాగంలో ఉన్న చర్మం కాలి మరో లేయర్ వరకు చేరుకుందని పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తం అవ్వకుంటే లేయర్ తో పాటు కండరాల వరకు కాలి తీవ్రంగా నష్టం జరిగేదని డాక్టర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మేధావుల పోరం కార్యవర్గ సభ్యులు

### అగ్రహారం నాగిరెడ్డి కి ఘనంగా సన్మానం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 4** గోనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీ నాగిరెడ్డి కి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మేధావుల పోరం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సందరరేగా ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, స్నేహితులు, అగ్రహారం వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. అగ్రహారం నాగిరెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ సహకారంతో ఈ నియామకం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడివెళ్ల నటరాజ రెడ్డి,వగురుర్ లక్ష్మీకాంత్ రెడ్డి, అగ్రహారం వీరారెడ్డి,గంజిహళ్లి మహేశ్వర్ రెడ్డి,బైలుప్పుల శివ భూషణ్ రెడ్డి, బజార్ రెడ్డి,ముగితి విరుపాక్షి రెడ్డి,ఎంకే శివప్రసాద్,గొరువ మహబూబ్ బాషా, పామయ్య, నరసింహులు,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు యు. ప్రభాకర్ రెడ్డి, జి. నారాయణ, ఆర్. శ్రీను, మహిళా నాయకురాలు లతా రెడ్డి, సావిత్రి, జ్యోతి, సుఫల, మేఘన, స్వాతి, ఈశ్వరమ్మ, అగ్రహారం నాయకులు గిరీష్ రెడ్డి,జయపాల్ రెడ్డి,పెద్ద రామిరెడ్డి, హనుమంత్ రెడ్డి, చిన్న హనుమంతు రెడ్డి,తిమ్మన్న,లక్ష్మీనారాయణ, రామాంజనేయులు,డీలర్ వెంకన్న,వెంకటరాముడు,భూషణం,బన్నూరు వెంకన్న, రాముడు,హరినాథరెడ్డి,నాగేషు, సునీల్,మురళి,సుధాకర్, శంకర్, రమేష్,మోహన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడు :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 04 పల్లె వెలుగు ప్రతినిధి:** దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందరరేగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట సూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు.ఆవిరావేం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి సూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్దంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,బీసీ సంక్షేమ అధికారి. క్రాంతి కిరణ్,ఆర్డిఓ రవి,ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ (పల్లె వెలుగు దినపత్రిక)** ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జోనల్ డ్యూటీ మీట్-2025 నీ జిల్లా ఎస్పీ శ్రీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ %ళూా% గారు ప్రారంభించడం జరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ (ఐదు జిల్లాలు) కి చెందిన 150 మంది పోలీస్ ఆఫీసర్స్ వివిధ విభాగాలకు చెందిన కాంపిటీషన్స్ ల పాల్గొనడం జరిగింది. నారాయణపేట, గద్వాల్, వనపర్తి ,మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ ఈ ఐదు జిల్లాల కు సంబంధించిన పోలీస్ ఆఫీసర్స్ అందరూ వివిధ విభాగాలలో వారి యొక్క నైపుణ్యతను ఎగ్జామ్ రూపంలో చూయించడం జరుగుతుంది. ఈ రోజు, రేపటితో ఈ యొక్క జోనల్ డ్యూటీ మీట్ 2025 ని పూర్తి చేస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఆఫీసర్స్ కనబరిచిన ప్రతిభను బట్టి వారు స్టేట్ లెవెల్ కి వెళ్తారని తెలిపారు. ఈ రోజు జరిగిన జోనల్ లెవెల్ పోలీస్ కాంపిటీషన్స్ అన్ని విభాగాలలో పోలీస్ ఆఫీసర్స్ కనబరిచిన నైపుణ్యాలను జిల్లా ఎస్పీ గారు క్షుణ?ంగా పరిశీలించడం జరిగింది. రేపు జరగబోయే పోలీస్ జోనల్ డ్యూటీ మీట్ 2025 క్లోజింగ్ ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ గారితో పాటు 04 జిల్లాల ఎస్పీలు కూడా వస్తున్నారు అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.



## మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టండి

### సీఐ రమేష్ రెడ్డి కి వినతి,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 4** ఎమ్మినూరు పట్టణంలో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టాలని, మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం(పి.వై.ఎల్) డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎక్సైజ్ సిఐ రమేష్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల యాజమాన్యాలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. డబ్బే ధ్యేయంగా వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. అనధికారకంగా బెల్ట్ షాపుల రూపంలో పట్టణంలో చాలామంది దుకాణాలలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మద్యాన్ని అమ్ముతున్నారని తెలియజేశారు. మరికొన్నిచోట్ల మద్యం షాపుల వారే పక్కనే ఉన్న చిరువ్యాపారస్తుల ద్వారా మద్యం బాటిళ్లను అధిక ధరలకు ప్రజలకు అమ్ముతున్నారని అన్నారు.మద్యం గొలుసు వ్యాపారం జరుపుతున్న వారిపై నేటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. అంతేకాకుండా కరా?టక మద్యం బాటిళ్లను విచ్చలవిడిగా టెట్రా ప్యాక్ లు రూపంలో అమ్ముతున్నారని తెలిపారు. ప్రధానంగా సోగుణూరు రోడ్డు నందు మద్యం వ్యాపారస్తుల ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిపారు. అలాగే పెద్ద బావి దగ్గర ఉన్న వైన్ షాప్ ద్వారా కూడా అప్పుడప్పుడు అల్లర్లు జరగడం వలన కాలనీ మహిళలు ,చిన్నారులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై, మద్యం రూపంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న చోట్ల వైన్ షాపులను తొలగించాలని మరో చోటుకు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు రాజు,మధు,బుజ్జన్న,వీరంజినేయులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు'.. తిరుపతి రూరల్ లో పులివర్తి నాని పర్యటన

సుపరిపాలన అందించడమే లక్ష్యంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తిరుపతి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా తిరుపతి రూరల్ మండలంలోని మంగళం పంచాయతీలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌తో కలిసి ఆయన పర్యటించారు. ముందుగా మంగళం పంచాయతీకి చేరుకున్న ఎమ్మెల్యే, ఎంపీలకు స్థానిక నాయకులు, మహిళలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు పంచాయతీ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 04 పల్లె వెలుగు ప్రతినిధి:** భూ భారతి రెవెన్యూ2 సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి తహశీల్దార్లు మరింత ఫోకస్ చేయాలని, షెడ్యూల్ సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రగతిపై రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా తహసీల్దార్లతో మండలాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలు, నోటీసులు జారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తుల పరిష్కారానికి తగిన షెడ్యూల్ సిద్ధం చేసి,దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని, నోటీసుల్లో సూచించిన తేదీన విచారణ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 48,651 దరఖాస్తులు వచ్చాయని, కానీ ఇప్పటి వరకు 1600 నోటీసులు జారీ చేశారని వేగం పెంచాలని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున అంతకుముందే దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారంలో పురోగతి చాలా తక్కువగా ఉందని వేగం పెంచాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ ఇండ్ల నిర్మాణానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని డిఆర్డీఓకు సూచించారు. ఇళ్ళు నిర్మాణానికి ఇసుక కొరత లేదని దశల వారిగా నిర్మాణ ప్రగతిపై నిధులు జమ జరుగుతుందని జాప్యం చేయక నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 4779 ఇండ్లు మంజూరు అయ్యాయని 1558 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 2794 ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ చేసిన ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష?, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి... సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు



**పల్లె వెలుగు ప్రతినిధి కరీంనగర్, జూలై 04** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు నేడు శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ కార్యకర్తలు శక్తివంచనలేకుండా కృషి చేయాలని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, ప్రజల మధ్య ఉండి పని చేసినప్పుడే గుర్తింపు ఉంటుందని, సిపిఐ నుండి ప్రజా ప్రతినిధులు ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా అందరికీ సంక్షేమ పథకాలు అందాలని, స్థానిక సంస్థలకు విధులు నిధులు చెందాలాంటె, క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు ఉంటేనే గ్రామీణ, పట్టణ పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం మూలంగా అభివృద్ధి కుంటుపడిపోయిందని, కేంద్రం నుంచి వచ్చే నిధులు రావడంలేదని తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంకటరెడ్డి సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతోమంది అమాయకమైన ఆదివాసీలను, ప్రజల కోసం పనిచేసే మావోయిస్టులను హతమారుస్తుందని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ఇప్పటికే అనేకసార్లు వారు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా క్రూరంగా వ్యవహరిస్తుందని, మేధావులను, ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ... జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాలను, బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో వార్డుమెంబర్ నుండి జిల్లా పరిషత్ సభ్యుల వరకు అలాగే పట్టణ, నగర ప్రాంతాల్లో కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేయాలని అందుకు తగిన కార్యాచరణ ఇప్పటినుండే రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది నిరుపేదలు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వెంకటస్వామి కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పోనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, అందె స్వామి, గూడెం లక్ష్మీ, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గా దేవి దేవస్థానం శ్రీ వారాహి దేవి నవరాత్రులు

## 9వ రోజు శ్రీ వారాహి దేవి పంచామృత అభిషేకం పూజ మూల మంత్ర హోమం అన్నప్రసాద వితరణ



**కీసర, జూలై 4 పల్లె వెలుగు దినపత్రిక.** శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గా దేవి దేవస్థానం శ్రీ వారాహి దేవి నవరాత్రులు, దమ్మాయిగూడ లో సైలెంట్ రెవెన్యూ ఎల్. ఎన్. ఆర్ కాలనీ శ్రీ కనకదుర్గా దేవి ఆలయంలో శ్రీ వారాహి దేవి నవరాత్రులు పురస్కరించుకు ని 9వ రోజు భాగంగా శ్రీ వారాహి దేవి పంచామృత అభిషేకం పూజ మరియు మూల మంత్ర హోమం మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలిఅమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి

## బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్



**నాగర్ కర్నూల్ జులై 04 (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ హాల్లో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి అంబేద్కర్ జాతర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది.ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అర్పించారు.ఈ సందరరేగా బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ కొడ్డి భూమి కోసం,భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం,నాటి నిజాం కాలంలో దేశ్ ముఖ్ ల దైర్జన్యాలకు ఎదురొడ్డి పోరాడి తొలి మరణం పొందిన తెలంగాణ వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.ఆయన పోరాటమే సాయుధ పోరాటానికి దారితీసి,నేడు భూ సంస్కరణలు రావడానికి,తెలంగాణ రావడానికి దారులు వేశాయని తెలిపారు.నాటి 7వ నిజాం కాలంలో దేశ్ ముఖ్ లైన రాంచంద్రారెడ్డి తల్లి జానకమ్మ ప్రజలపై అధిక పన్నులు బలంతంగా వసూలు చేస్తూ ప్రజల్ని వెట్టి చాకిరీ చేయిస్తూ రాక్షస పాలన చేస్తుంటే అట్టి అన్యాయాన్ని సహించక నాటి రాజ్యం పై ఎదురు తిరిగి ప్రజల్ని చైతన్యం ఎదురొడ్డి ప్రజల్ని చైతన్యం చేస్తున్న సంధర్భంగా దొడ్డి కొమురయ్య పై నాటి పోలీసులు కాల్పులు జరుపగా వీర మరణం పొందిన తెలంగాణ మొదటి వీరుడని ఆయన పోరాటాన్ని తెలంగాణ సమాజం,యావత్తు దేశ ప్రజలు మరిచిపోరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుట శ్రీనివాస్,పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిలకర బాలస్వామి, బిఆర్ఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ నరిగె నరేందర్, జర్నలిస్టు కల్మూరి శేఖర్ లు పాల్గొన్నారు.

## టాస్క్ 15వ రీజినల్ సెంటర్ ప్రారంభోత్సవం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .



**మహబూబ్నగర్ (పల్లె వెలుగు దినపత్రిక):** ఈరోజు మహబూబ్ నగర్ నియోజకవర్గంలో టాస్క్ 15వ రీజినల్ సెంటర్(తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ 15వ శిక్షణ కేంద్రం) ప్రారంభోత్సవం సందరరేగా మహబూబ్ నగర్ గౌరవ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారితో... కలిసి కార్యక్రమంలో పాల్గొన్న... శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... ఈ సందరరేగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... టాస్క్ 15వ రీజినల్ సెంటర్ మహబూబ్నగర్లో ఏర్పాటు చేయడం సంతోషకరమని,ఈ రీజినల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు వివిధ రంగాలలో వారికి కావాల్సిన నైపుణ్య తరగతులు నిర్వహించి,వారికి ఉపాధికి అవకాశాలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో టాస్క్ పనిచేస్తుందని,టాస్క్ అనేది పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సంబంధాలను ఏర్పరచి,విద్యార్థులకు అందుకు తగ్గట్టుగా సిద్ధం చేస్తామని, టాస్క్ స్కిల్ సెంటర్ ద్వారా ముఖ్యంగా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్,టెక్నికల్ ట్రైనింగ్,ఇండస్ట్రీ ఇంటరాక్షన్ లాంటి అంశాలపై తరగతులు నిర్వహించి,వారు ఎక్కువ ఉపాధిఅవకాశాలు పొందేలా క ృషిచేస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో...టాస్క్- సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా గారితో పాటు రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి %ఉ% టాస్క్ ప్రతినిధుల బృందం మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డు సమస్యలు పరిష్కరించాలి పురపాలక కమిషనర్ కు బిజెపి నేతల వినతి




**కల్వకుర్తి: (పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఒకటో వార్డులో బిజెపి నాయకులు మార్నింగ్ వాక్ లో అక్కడి ప్రజలను కలువగా అక్కడి ప్రజలు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది హైదరాబాద్ రోడ్డు నుంచి బచ్చన్ స్కూల్ వెళ్లే దారిలో గంగాధర్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కావాలని 15 సంవత్సరాలుగా ఇండ్ల నిర్మాణం అయినప్పటికీ మురికి కాలువల నిర్మాణం కాలేదు తక్షణమే పనులు నిర్మించాలని కోరడం జరిగింది ఒకటవ వార్డు బచ్చన్ స్కూల్ ముందు ఉన్న ఇండ్ల మధ్యలోకి వర్షపు నీరు మురికి నీరు నిలుచుచున్నవి అట్టి నీరుని బయటకు పోకుండా పక్క ల్యాండ్ వాళ్లు ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది అందువలన వర్షపు నీరు మురికి నీరు అక్కడికి చేరుకొని చెరువుల తలపిస్తుంది ఇండ్లలోకి వర్షపు నీరు మురికి నీరు పాములు ఇతరతర జీవరాసులు ఇండ్లలోకి రావడం జరుగుతుంది తద్వారా ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు ఒకటో వార్డు లో గల వాసవి రైస్ మిల్ ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు కలవు అట్టి పైపు లు వృధాగా ఉన్నందున తక్షణమే అక్కడ డ్రైనేజీ పనులు ప్రారంభించవలసిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులు కల్వకుర్తి మున్సిపల్ ఏఈఈ షబ్బీర్ అహ్మద్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి,నరెడ్ల శేఖర్ రెడ్డి కృష? గౌడ్, గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ కాలనీ వాసులు పాల్గొన్నారు

## ఉప్పల వెంకటేష్ అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసిన లింగసాని పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు:



**కల్వకుర్తి జులై 4 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి మండలంలోని లింగసాంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారిని ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి లింగసాని పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న దేవాలయానికి సహకరించమని కోరగా తప్పకుండా సహకరిస్తానని ఉప్పల వెంకటేష్ అన్నగారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశు రాములు ,శేఖర్ రెడ్డి, భీమయ్య ,అజయ్, గోపాల్ నాయక్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, నిరంజన్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వెల్దండ జులై 4 (పల్లె వెలుగు దినపత్రిక):** మండల పరిధిలోని పల్గు తాండలో అకస్మాత్తుగా మృతి చెందిన సభావత్ రాజు కుటుంబాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ(దిశ) కమిటీ సభ్యులు ఎం.మోతీలాల్ నాయక్ పరామర్శించి,కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఈ సందరరేగా బాధితుడి తండ్రి భీర్సింగ్ కు రూ,5000 వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భక్యా నాయక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్,నాయకులు లాల్ నాయక్,చంద్య నాయక్, గెమ్య నాయక్,మల్లేష్,సాయి కుమార్,మోహన్,బిక్కు,కీమ్యా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ప్రాణా హాని జరగకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 04 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమాపక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలీదని యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యా చరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్షన్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు.ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్టతను పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. 2022-23 వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు రహదారులపై చేరిన సందరాలేలో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోకలను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గరిణీ మహిళలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదలు వచ్చినపుడు విద్యుత్తు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, ముందస్తుగా మంచినీటి పైపులు, కుళాయిలు పరిశీలించి లేకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల నివేదిక ఇవ్వాలని, ఆర్ అండ్ బి అధికారులు ధ్రువీకరణ తదుపరి కూల్చివేత చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతి, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర సేవలకు కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర సేవలకు అగ్నిమాపక, ఎస్డీఆర్ ఎఫ్ టీములు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిఎస్పీ సంపత్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యా, పంచాయతి రాజ్, విద్యా, వైద్య, డిఆర్డీఓ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'కు చట్టబద్ధత.. సంతకం చేసిన ట్రంప్

అమెరికాలో పన్నుల కోతలు, ప్రభుత్వ వ్యయ నియంత్రణల కోసం ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టంగా మారింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ బిల్లుపై సంతకం చేయడంతో ఇది అధికారికంగా అమల్లోకి వచ్చింది. రిపబ్లికన్ పార్టీ సభ్యులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తుండగా ట్రంప్ ఈ చట్టాన్ని ఆమోదించారు. అయితే, ఈ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందడానికి తీవ్రమైన రాజకీయ ఉత్కంఠ నడిచింది. ఈ బిల్లుపై సెనెట్లో జరిగిన ఓటింగ్లో ఇరుపక్షాల బలాబలాలు సమానంగా నిలిచాయి. ముగ్గురు రిపబ్లికన్ సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో పరిస్థితి ఉత్కంఠగా మారింది.

## నాగర్ కర్నూల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్థసారధి గారికి మెమరండం ఇవ్వడం జరిగింది



మహాత్మా గాంధీ ఎత్తిపోతల నీరు కాలువలకు చెరువులకు వెంటనే విడుదల చేయాలిల్ల శ్రీశైలం బ్యాక్ వాటర్ సరిపోయినంత ఉన్నందున రైతులకు వెంటనే నీరు విడుదల చేయాలి.ఎత్తిపోతల నిర్వహణ సరిగా లేదు .రెండు మోటార్లు సరిగా పనిచేయడం లేదు అధికారులు పట్టించుకోవడం లేదుకాలువలు జమ్ముతో నిండి ఉంది, వర్షాకాలం రాకముందే చేయాల్సిన పనులను అధికారులు పట్టించుకోవడం లేదుఈ విషయాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తూ ఖండిస్తుంది వారం రోజులు శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసే పరిస్థితి ఉన్నందున కాల్వలకు పంపింగ్ చేయకపోవడం వల్ల వారి చిత్తశుద్ధి తెలుస్తుందిఈ విషయాల పైన భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నీళ్లు వదలకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందని తెలియజేస్తున్నాను. భారతీయ జనతా పార్టీ డిమాండ్లు ఎం జి కే ఎల్ ఐ వెంటనే పంపింగ్ ప్రారంభించి కాలువలకు చెరువులకు నీళ్లు అందించాలి. పనిచేయని రెండు మోటార్లకు వినియోగంలోకి తీసుకురావాలి. కాలువలో పూడిక జమ్ము తొలగించి నిరంతరము వాటి నిర్వహణ ప్రత్యేక ప్రాధాన్యత ప్రోటోకాల్ పరిశీలించాలి. చివరి ఆయకట్టు వరకు నీరు అందే విధంగా చూడాలి. వర్షాకాలం రాకముందే మోటర్లు మరమ్మతులు కాలువల నిర్వహణ ప్రతి సంవత్సరం వానాకాలం వచ్చేలోపే పూర్తి చేయాలి అని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి గారు, టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ , ప్రమోద్ కుమార్ గారు,భీమేష్ , నాగర్ కర్నూల్ టౌన్ జనరల్ సెక్రెటరీ కొండ కింది జగదీశ్వర్ రెడ్డి , సెక్రటరీ బాలరాజు , రూరల్ ప్రధాన కార్యదర్శి గోపాల బాల మల్లయ్య, రూరల్ ప్రెసిడెంట్ నోమేశ్వర్ రెడ్డి , తాడూరు మండల ప్రెసిడెంట్ సుదర్శన్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి,రాజేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సత్యం, కిసాన్ మోర్చా బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాల పేరుతో చితకబాదుడు

### స్పృహ తప్పి పడిపోయిన మహిళ

### మద్దూర్ మున్సిపాలిటీలో ఘటన

### వీడియో చిత్రీకరణతో వైరల్



మద్దూర్ పల్లె వెలుగు దినపత్రిక: మంత్రాల పేరుతో ఓ మహిళను తీవ్రంగా కొట్టిన ఘటన నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపల్ కేంద్రంలో ఒద్యాత్మిక కేంద్రం వద్ద జరిగింది పట్టణ కేంద్రంలోని ఆధ్యాత్మిక కేంద్రం వద్దకు మొక్కుబడి కోసం ఓ మహిళ శుక్రవారం వచ్చింది అక్కడ ఉన్న ఓ బాబా ఊగుతూ తానే దేవుడనని ఆ మహిళను దారుణంగా చంద్రకోలతో కొడుతూ చిత్రహింసలు పెట్టాడు మహిళ నొప్పి భరించలేక పక్కకు వెళ్లామని ప్రయత్నించిన బాబా దగ్గర పని చేసే వ్యక్తి మళ్లీ ఆమెను ముందుకు నెట్టి దారుణంగా కొట్టారు ఆ బాబా కొడుతున్న దెబ్బలకు తట్టుకోలేక మహిళ ఒక్కసారిగా కింద పడిపోయింది ఈ దృశ్యాన్ని ఎక్కడున్నా వ్యక్తి ఫోన్లో వీడియో తీయగా అది వైరల్ అయింది

# రచ్చబండ కార్యక్రమం



### మోడీ విజయాలను వివరిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ

అచ్చంపేట, జూలై 4, (పల్లె వెలుగు దినపత్రిక) : అచ్చంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు (శుక్రవారం, జూలై 4, 2025) నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమం విజయవంతమైంది పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గంగిశెట్టి నాగరాజు గారు పాల్గొని మాట్లాడుతూ స్థానిక ప్రజలతో నేరుగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, మరియు దేశ ప్రగతికి సంబంధించిన విజయాలను ప్రజలకు వివరించారు. అనంతరం, ఆయా బూతులలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై లోతుగా చర్చించి, వాటి పరిష్కారానికి బీజేపీ పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, పోరాట పంథాపై దిశానిర్దేశం చేశారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రోడ్ల దుస్థితి, స్థానిక అభివృద్ధి పనులు వంటి అంశాలపై ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం (బీజేవైఎం) నాయకులు, అన్ని బూత్‌ల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు, పట్టణ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, అలాగే పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయడానికి ఈ రచ్చబండ వేదికగా నిలిచింది. పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను క్షుణ్ణంగా నమోదు చేసుకుని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ గారు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మండికారి బాలాజీ గారు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముక్కాల రేవయ్య గారు నాగర్ కర్నూల్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరు జానకి గారు మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ 'రచ్చబండ' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుంది. ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కౌన్సిల్ నెంబర్ రామచంద్రయ్య అచ్చంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి రంగనేని రవీందర్ మహేశ్వర మధు గోలి రైనయ్య బయ్యరాజు చైతన్య చారి శివచంద్ర చందులాల్ అమర్ మల్లయ్య శంకర్ గౌడ్ రాము యాదవ్ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల వాహన తనిఖీల్లో 72 వాహనాలు సీజ్

### డి ఎస్ పి సూర్యనారాయణ



భూపాలపల్లి జులై 04 పల్లె వెలుగు ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కాటారం డిఎస్పి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గంట గూడెం లో రెండు గంటలపాటు నిర్వహించిన వాహన తనిఖీల్లో 72 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించరాదని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని కేసులలో ఇరుక్కోవాల్సి వస్తుందని 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు లైసెన్స్ తీసుకొని వాహనాలు నడిపించాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు హెల్మెట్ ధరించాలని డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. తల్లిదండ్రులు తమ సెల్ ఫోన్ లను పిల్లలకు ఇవ్వడం ద్వారా వాటిని చూడడం ద్వారా ఇతర వ్యసనాలకు లోనవుతున్నారని, పసిపాపలు ఆడుకోవడానికి లేదా ఏడవకుండా ఉండడానికి సెల్ ఫోన్లను ఇవ్వడం ద్వారా కాంతి కిరణాలతో పిల్లల కళ్ళు దెబ్బతింటాయని డిఎస్పి వివరించారు ట్రాఫిక్ నిబంధనలు ఇతర అంశాలను కార్డెన్ సెర్చ్ లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రావు, ఎస్సై లు మహేందర్ కుమార్,అభినవ్, సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలపై భూ వివాద కేసులు పెట్టకండి



ములుగు జులై 04 పల్లె వెలుగు ప్రతినిధి: వెంకటాపురం (రామప్ప) మండలంలో ఆదివాసీ భూ హక్కుల పరిరక్షణకు సంబంధించి వినతులు, సమస్యలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. షెడ్యూల్ ఏరియాల్లో భూ వివాదాల నేపథ్యంలో అమాయక ఆదివాసీ రైతులపై పోలీస్ కేసులు నమోదు చేయవద్దని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావుకు వినతిపత్రం అందజేశారు. కోనేరు రంగారావు సిఫారసుల ప్రకారం డీజీపీ కార్యాలయం విడుదల చేసిన సర్క్యులర్ కాపీని కూడా మెమోరాండంతో పాటు సమర్పించి చినట్లు ఆయన తెలిపారు. షెడ్యూల్ ఏరియాల్లో 1/70, పేసా వంటి చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ, కొంతమంది గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా ఆదివాసీల భూములను ఆక్రమించేందుకు చూస్తున్నారని వివరించారు. గిరిజనేతరులు పట్టాలు కలిగి ఉన్నంత మాత్రాన వారికి హక్కులు లభించవని, ఆ భూములు చట్టబద్ధమైనవా కాదా అనేది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు నిర్ణయించే విషయమని స్పష్టం చేశారు. రాజకీయ, ఆర్థిక బలం కలిగిన వలస గిరిజనేతరులు, విద్య లేని అమాయక ఆదివాసీలపై తప్పుడు కేసులు పెట్టించి పోలీసులను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తున్నారని ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు. కోనేరు రంగారావు నివేదిక ప్రకారం దాదాపు 8,700 ఎకరాల గిరిజనుల సాగుభూములు అన్యాక్రాంత మైనట్లు కమిషన్ నివేదికలో పేర్కొనబడిందని చెప్పారు. సివిల్ వివాదాల నేపథ్యంలో గిరిజనులపై ట్రెస్పాస్ కేసులు నమోదు చేయరాదని, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.పి. గౌతమ్ ఐఏఎస్ విడుదల చేసిన ప్రత్యేక సర్క్యులర్‌ను ఉద్దరిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్పీ కార్యాలయాలకు పంపినట్లు తెలిపారు. ఏదైనా భూ వివాదాలు ఉంటే ప్రజలు నేరుగా మండల మెజిస్ట్రేట్ వద్దకు వెళ్లాలని, పోలీసులకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అనంతరం వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనంలో రైతులతో సమావేశం నిర్వహించి, అంకన్నగూడెం ప్రాంతంలో వలస గిరిజనేతరుడు ఆదివాసీ రైతులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నాడని బాధితుల ఆవేదన విన్నారు. ఎప్పుడూ భూమిపై పని చేయని వలస గిరిజనేతరుడు పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నాడని స్థానిక ఆదివాసీలు ఆరోపిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా వలస గిరిజనేతరులకు పట్టాలు ఇస్తూ ఉన్నారని విమర్శించారు. గిరిజన, గిరిజనేతరుల మధ్య భూ సమస్యలు చట్టపరంగా పరిష్కరించాలని తహసీల్దార్ వేణుగోపాల్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, అంకన్నగూడెం రైతులు మిడెం లక్ష్మయ్య, బొగ్గుల సురేష్, ఇతర గ్రామ రైతులు, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

### - జూలై 31వరకు ధర్నాలు,ఆందోళనలు చేయొద్దు :ఎస్పి శబరీష్



ములుగు జూలై 04 పల్లె వెలుగు ప్రతినిధి: శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేసి తీరుతాం.

### బడే నాగజ్యోతి గారు

### ములుగు నియోజకవర్గ ఇంచార్జి

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 4 : కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్న గొంతుకల అణచివేతలపై పత్రిక విలేకరులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఈనెల 7న ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టి తీరుతామని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ %ం% మాజీ జెడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి గారు ఒక ప్రకటనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల వేధింపులకు నియోజకవర్గంలో ఇప్పటికే ముగ్గురు బలిదానం అయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరింపులకు గురి చేసినందుకు గాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ దుబ్బ రమేష్ కుటుంబానికి అండగా ఏటూరునాగారం నుండి వస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం తప్పు చేయని మంత్రి ధనసరి అనసూయకు భయమెందుకు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలకు నిరసనగా ఈనెల 7న చేపట్టబోయే కార్యక్రమానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేయగా గంట వ్యవధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని అన్నారు. మంత్రి సీతక్క భయంతోనే అధికారుల మీద ఒత్తిడి తీసుకువచ్చి సిటీ యాక్ట్ అమలు చేపించడం, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాస్వామ్య బద్దంగా ములుగు జిల్లా ప్రజల స్వేచ్ఛకోసం బిఆర్ఎస్ పార్టీ శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టుతాం.. కాంగ్రెస్ నాయకుల అవినీతి పైన వార్తలు రాసిన పత్రికా విలేకరుల మీద భౌతికంగా దాడులు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక దందాలు అవినీతి అక్రమాలు , భూ కబ్జాలు, ప్రశ్నించిన వారి పైన దాడులు ములుగు నియోజకవర్గంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నవి. అనర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పైరవీకారులకు బ్రోకర్లకు, పర్సంటేజీలు ఇచ్చిన ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం సీతక్క మార్క్ రాజకీయం చేస్తుందని అన్నారు .... కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ ను,జర్నలిస్టులను వేధిస్తూ కేసులు పెడుతూ,భౌతిక దాడులు చేస్తూ భయపెడుతున్న పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఈ నెల 7న ప్రజా నిరసన కార్యక్రమం ములుగు జిల్లాలో చేసి తీరుతామని అన్నారు. సమ్మక్క సారలమ్మ ఉద్యమించినగడ్డ, తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర ముఖ్యమంత్రి తరిమికొట్టింది గుర్తుపెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలారా! గిరిజన దొరసాని గడిని బద్దలు కొట్టుకొని స్వచ్చందంగా ప్రజలు రోడ్డుమీద వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టాలని బడే నాగజ్యోతి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఆత్మ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆమె కోరారు..



## కెవిపిఎస్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూలై 4 : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ %నజుూం% సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం వారు ఎదుర్కొంటున్న వివక్షతను సమస్యలను రూపుమాపడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని వారు తెలియజేశారు అంతేకాకుండా ఈ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీలు అనేక రూపాల్లో కుల వివక్షతను అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని ఆయా వివక్షతను అగ్రకులాలు ఇకనుంచి వీడనాడాలని అందరు సమానంగా జీవించాలని సాటి మనిషిని మనిషిగా గౌరవించాలని తక్కువ కులం అని చిన్న చూపుతో వివక్షతకు గురి చేయొద్దని అన్నారు అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా కుల వివక్షత అనేది రూపాలు మార్చుకుంది తప్ప వివక్ష అనేది పూర్తిగా లేకుండా పోలేదని ఇంకా మారడం లేదని అన్నారు ప్రజలందరూ కలిసి ఐక్యమత్యంగా కులమత అగ్ర పేద అనే తేడా లేకుండా జీవిస్తేనే ఈ సమాజం సజావుగా ముందుకు సాగుతుందని తెలియజేశారు ఈ జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యల పైన భవిష్యత్తులో పోరాడడం కోసం జిల్లా నూతన కమిటీని 19 మందితో ఎన్నుకోవడం జరిగింది జిల్లా నూతన అధ్యక్షులుగా అంబాల మురళి, జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా రత్నం.ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులుగా గగ్గిళ్ళ.దేవయ్య,మాణిక్యం, యాసం.రమేష్, సహాయ కార్యదర్శులుగా జన్ను దేవేందర్, నరేష్ జిల్లా కమిటీ సభ్యులుగా గుండమల్ల ప్రసాద్, పసుల కోటయ్య, బొడ్డు మహేష్, ప్రదీప్, మహేందర్, యాదగిరి, సువర్, సమ్మయ్య, గోగు.మల్లయ్య, యనమల్ల.ప్రవీణ్ కుమార్, వారితో పాటుగా మంగపేట, తాడువాయి, నుంచి ఒక్కొక్కరుగా జిల్లా కమిటీకి ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు అనంతరం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ జిల్లా వ్యాప్తంగా ఉన్న సామాజిక అసమానతలను కుల వివక్షతను రూపుమాపడం కోసం జిల్లా కమిటీగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేస్తూ నూతన కమిటీ ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర కమిటీ అదే విధంగా జిల్లా ప్రజాతంత్ర ఉద్యమ బాధ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు



# పేద ప్రజల అభివృద్ధే విజన్ 2047 లక్ష్యం: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ






**ఆళ్లగడ్డ ప్రతినిధిజులై 4,: పల్లె వెలుగు** పేద ప్రజల అభివృద్ధితో పాటు రాబోయే తరానికి ఫ్యూచర్ అందించడమే విజన్ 2047 లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎం పి డి ఒ కార్యాలయం లో స్వర?ంధ్ర విజన్ 2047 ఆళ్లగడ్డ నియోజకవర్గం మండల స్థాయి అధికారులతో విజన్ ప్లాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై మాట్లాడుతూ విజన్ ప్లాన్ గురించి మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం, ఆళ్లగడ్డ ను ఏ విజన్లో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులతో ఇలా చర్చించుకోవడం చాలా సంతోషంగా ఉండన్నారు. ఎప్పుడు రాజకీయాలే కాకుండా ప్రజలకు ఏమి అవసరమని తెలుసు కోవడానికి విజన్ 2047 పెట్టడం హర్షనీయం అన్నారు. విజన్ 2047 పెట్టి వదిలేసేది కాదని, దీనికి సపరేట్ కార్యాలయం ఏర్పాటు చేసి ఆరు నెలలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి, ఐదు సంవత్సరాలకు ఒకసారి నియోజకవర్గ అభివృద్ధి గురించి, అలాగే రాబోయే తరానికి ఫ్యూచర్ గురించి తెలుసుకోవడానికి మార్గంగా ఉంటుందన్నారు. 2033 నాటికీ ఇన్కమ్ 1,45000 రూపాయలు ఉంటే 2038 కి 2,30,000 పెరిగేలాగా ఆదాయం ఎలా తీసుకురావాలని అధికారులతో చర్చించే అవకాశం వచ్చిందన్నారు. అలాగే రైతులకు ఆదాయం ఎలా వస్తుంది, కొత్త పంటలు ఎలా వేయాలి అని చర్చించడం మంచి పరిణామం అన్నారు. విజన్ 2047 లో అనాధలు చదువుకోడానికి, డబ్బు లేని పెదవారిని ఎవరైనా డబ్బులు ఉన్న వారు ప్రభుత్వం తరపున అడాప్ట్ చేసుకొని వారికి సహాయం చేసేలాగా ఈ విజన్ ను ఏర్పాటు చేయడం అనేది చాలా సంతోషం ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని అన్ని మండలాల ఎం ఆర్ ఒ లు, ఎం పి డి ఒ లు, అగ్రికల్చర్ అధికారులు, హౌసింగ్ అధికారులు, ఉపాధి హామీ అధికారులు, ఎం ఈ ఒ లు తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పేద ప్రజల అభివృద్ధితో పాటు రాబోయే తరానికి ఫ్యూచర్ అందించడమే విజన్ 2047 లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎం పి డి ఒ కార్యాలయం లో స్వర?ంధ్ర విజన్ 2047 ఆళ్లగడ్డ నియోజకవర్గం మండల స్థాయి అధికారులతో విజన్ ప్లాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై మాట్లాడుతూ విజన్ ప్లాన్ గురించి మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం, ఆళ్లగడ్డ ను ఏ విజన్లో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులతో ఇలా చర్చించుకోవడం చాలా సంతోషంగా ఉండన్నారు. ఎప్పుడు రాజకీయాలే కాకుండా ప్రజలకు ఏమి అవసరమని తెలుసు కోవడానికి విజన్ 2047 పెట్టడం హర్షనీయం అన్నారు. విజన్ 2047 పెట్టి వదిలేసేది కాదని, దీనికి సపరేట్ కార్యాలయం ఏర్పాటు చేసి ఆరు నెలలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి, ఐదు సంవత్సరాలకు ఒకసారి నియోజకవర్గ అభివృద్ధి గురించి, అలాగే రాబోయే తరానికి ఫ్యూచర్ గురించి తెలుసుకోవడానికి మార్గంగా ఉంటుందన్నారు. 2033 నాటికీ ఇన్కమ్ 1,45000 రూపాయలు ఉంటే 2038 కి 2,30,000 పెరిగేలాగా ఆదాయం ఎలా తీసుకురావాలని అధికారులతో చర్చించే అవకాశం వచ్చిందన్నారు. అలాగే రైతులకు ఆదాయం ఎలా వస్తుంది, కొత్త పంటలు ఎలా వేయాలి అని చర్చించడం మంచి పరిణామం అన్నారు. విజన్ 2047 లో అనాధలు చదువుకోడానికి, డబ్బు లేని పెదవారిని ఎవరైనా డబ్బులు ఉన్న వారు ప్రభుత్వం తరపున అడాప్ట్ చేసుకొని వారికి సహాయం చేసేలాగా ఈ విజన్ ను ఏర్పాటు చేయడం అనేది చాలా సంతోషం ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని అన్ని మండలాల ఎం ఆర్ ఒ లు, ఎం పి డి ఒ లు, అగ్రికల్చర్ అధికారులు, హౌసింగ్ అధికారులు, ఉపాధి హామీ అధికారులు, ఎం ఈ ఒ లు తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తెదేపాశ్రేణులు



**అమరావురం పల్లె వెలుగు జులై 04:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బాగంగా ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర ప్రధనకార్యదర్శి శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు అగ్రహారం మరియు కేశవరం గ్రామాలలో, ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనలను వివరిస్తూ , ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, తల్లికి వందనం అమలు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పరిశ్రమలు నెలకొల్పడం, అంటే అనేక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు తాగునీరు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రేషన్ కార్డ్, విద్యుత్ సమస్య, ప్రభుత్వ ఇల్లు, వైద్య ఆరోగ్య, సేవల, సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగ పరిష్కరించాలని సూచించారు. మండల కన్వీనర్ కృష?మూర్తి, మండల జయకుమార్ కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్ నవీన్, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, శివరుద్రప్పా, చంద్రశేఖర్ గౌడ్, రాధాకృష?, సర్పంచ్ ధనుంజయ, కో కన్వనర్ చెన్నప్ప, మంజు తారక్, పిఎస్ ప్రసాద్, దాదు, మార్కెట్ యార్డు మెంబర్ విరూపాక్ష, శివకుమార్ యాదవ్, కే శివరం రమేష్, మండల సీనియర్ నాయకులు డీలర్ ఉప అధ్యక్షులు స్టూడియో హనుమంతు, కేశవరం పంచాయతీ కన్వీనర్ చిక్కన్న, ప్రభు, ఈశ్వరప్ప, మద్దనకుంట రఘు, నాగరాజు, రామలింగ, నగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లు మంజునాథ, గిరీష్, వెంకటేష్ అగ్రహారం మరియు కే శివరం గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## వరద కాలువలో మరమ్మత్తులు చేయించిన మార్కెట్ చైర్మన్




**కేసముద్రం, జులై 04(పల్లె వెలుగు** కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ పరిధిలోని వరద కాలువ (మోరి)లో శుక్రవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మరమ్మత్తు పనులు చేయించారు. వరద ప్రవాహానికి అడ్డుగా ఉండడంతో కేసముద్రంలో కొన్ని నెలల క్రితం అతి భారీ వర్షాలు కురవడం వల్ల అంబేద్కర్ సెంటర్ అండర్ బ్రిడ్జ్ నుండి వర్షపు నీరు పోవడం వీలుకాక రైల్వే ట్రాక్ కు ఇరువైపులా జలమయమై భారీ వరద నీటితో నిండి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. రోడ్డుకిరువైపుల ఉన్న షాపులు, ఇండ్లకు నీళ్లు పోయి ఆర్థిక నష్టం జరిగింది. మరలా అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని సంతోష్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఎక్సవేటర్ యంత్రంతో అండర్ బ్రిడ్జిని, రైల్వే ట్రాక్ వరకు నీరు పోయే విధంగా పేరుకుపోయిన రాళ్లు బురదను తీసి నీళ్లు పోయేలా పనులు చేయించారు. ఈ సందరరేగా అంబేద్కర్ సెంటర్, సంతోష్ నగర్ కట్ట ప్రజలు మార్కెట్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, ఓలం మురళి, శివారపు శ్రీధర్, జలీల్, మంగీలాల్, గండి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, దొడ్డి కొమరయ్య.



### ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య. 79 వ వర్ధంతి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జులై 4 :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు శుక్రవారం శ్రీ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో శ్రీ దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు, యార మల్లయ్య, గోవింద రాజుకుమార్ కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్ ములుగు మండల అధ్యక్షుడు రాసా కుమార్ ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియషణ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెలొరే అధికారి లక్ష్మన్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెలొరే శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ

**అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత.**



**కేసముద్రం, జులై 04(పల్లె వెలుగు):** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన బబ్బురు రవి భార్య యాకలక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇటీవల మరణించగా మృతురాలి కుమారుడు కార్తీక్, కుమార్తె సుష్మలను శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలు యాకలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెజికెఎస్ మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి స్వరూప సోమయ్య, మోడెం రాజు, ఈర యాదమ్మ, సింగని మల్లేష్, షేక్ జానీ, గంగపురపు వెంకన్న, గంధం సంతోష్, షేక్ సైదులు, వెంకన్న, విజేందర్, కృష?, సాంబయ్య, యాకన్న, సతీష్, రవి, హరీష్, రఫీ, ఆశూ, హర్షిత్, విజేందర్, రవి, కిషన్, అరవింద్, విజేందర్, సోమయ్య, ప్రణయ్, రంగయ్య, సద్దాం, మొగిలి, సత్యం, సుధాకర్, రాము, రమ, జ్యోతి, శ్రావణి, జయమ్మ, శోభ, ఫాతిమా, కొమురమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ తో సామాన్య ప్రజలపైన ఎమర్జెన్సీ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**పెద్ది సుదర్శన్ రెడ్డి**
**బిఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ శాసనసభ్యులు**

**ములుగు జిల్లా బ్యూరో(పల్లె వెలుగు ) జూలై 4:** ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు, భూ కబ్జాలపై ప్రశ్నించిన వారిపైనా పోలీసు కేసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టుల పైన భౌతిక దాడులు చేస్తున్న సంఘటనలకు వ్యతిరేకంగా ఈ నెల 7నా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ప్రకటించిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క ములుగు జిల్లా పరిధిలో సిటీ పోలీస్ ఆక్ట్ అమలు చేస్తామని చెప్పడం ములుగు జిల్లాలో సామాన్య ప్రజల పైన ఎమర్జెన్సీని ప్రకటించడమే. అని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాస్వామ్య బద్ధంగా ములుగు జిల్లా ప్రజల స్వేఛ్ఛ కోసం బిఆర్ఎస్ పార్టీ శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపడుతుంది.. ములుగు జిల్లాలోని సామాన్య ప్రజలు స్వేఛగా తమ హక్కులను కాపాడుకునే పరిస్థితి లేకుండా పోతుంది. అడవిలో జీవించే గిరిజనుల ఇండ్లను కూల్చడం వారిపైన అక్రమ కేసులు పెట్టడం నిత్య కృత్యంగా మారింది.అడుగడుగునా పోలీసుల ఆంక్షలు అక్రమ కేసులతో జిల్లా ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలను అవినీతి అక్రమాలను ఇసుక దందాలను భూ కబ్జాలను ప్రజలకు వివరిస్తాం. ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ నాయకుల పనితీరును ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ పైన, వార్తలు రాస్తున్న పత్రిక విలేకరుల పైన జరుగుతున్న భౌతిక దాడులను ప్రజా నిరసన కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేస్తాం.. మంత్రి సీతక్క నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునీ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు ముఠాగా ఏర్పడి సామాన్య ప్రజలను వేధిస్తూన్నారు,సంక్షేమ పథకాలను అనర్హులకు అందిస్తున్నారని ప్రశ్నిస్తున్న వారి పైన అక్రమ కేసులు పెడుతున్నారు, వీరి చర్యల వలన ములుగు జిల్లాలో ఇప్పటికే ముగ్గురు బలిదానం అయ్యారు. ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలోఈనెల 7న జరిగే ప్రజా నిరసన కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పార్టీ నాయకత్వం తో పాటు ములుగు జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటారు...



# గుండాల బ్రహ్మయ్య దశదినకర్మకు హాజరైన సమ్మి గౌడ్.



**కేసముద్రం, జులై 04(పల్లె వెలుగు:** ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన మిడ్ వెస్ట్ గ్రానైట్ లో ప్రొక్లైనర్ ఆపరేటర్ గుండాల సారయ్య తండ్రి గుండాల బ్రహ్మయ్య ఇటీవల మరణించగా శుక్రవారం వారి దశదినకర్మకు హాజరై వారి కుమారులు గుండాల సమ్మయ్య, సారయ్య లను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి బ్రహ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, దాసరి ప్రకాష్, రవి, బైరు వినయ్, గుర్రం రాజేష్, ఉడుత అనిల్ తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com